بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10 సంచిక : 13

వార్షిక చందా 600/-రూ॥

27 మార్చి 2025 క్రీ, శ. 27 అమాన్ 1404 హి, శ. 26 రమజాన్ 1446 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُتِبَ عَلَیۡکُمُ الصِّیَامُ کَمَا کُتِبَ عَلَی الَّذِیۡنَ مِنۡ قَبۡلِکُمۡ لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ ﴿۱۸۴﴾

**అనువాదం:** ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

(బఖరహ్:184)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

---

فَمَنۡ شَہِدَ مِنۡکُمُ الشَّہۡرَ فَلۡیَصُمۡہُ ؕ

**కనుక మీలో ఎవరైనను ఈ మాసమును (అనారోగ్య రహితము, ప్రయాణ రహిత స్థితిలో )పొందినచో ఉపవాస నియమమును పాటించవలెను.**

### పవిత్ర ఖుర్ఆన్:

وَاِذَا سَاَلَکَ عِبَادِیۡ عَنِّیۡ فَاِنِّیۡ قَرِیۡبٌ ؕ اُجِیۡبُ دَعۡوَۃَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلۡیَسۡتَجِیۡبُوۡا لِیۡ وَلۡیُؤۡمِنُوۡا بِیۡ لَعَلَّہُمۡ یَرۡشُدُوۡنَ ﴿۱۸۷﴾ اُحِلَّ لَکُمۡ لَیۡلَۃَ الصِّیَامِ الرَّفَثُ اِلٰی نِسَآئِکُمۡ ؕ ہُنَّ لِبَاسٌ لَّکُمۡ وَاَنۡتُمۡ لِبَاسٌ لَّہُنَّ ؕ عَلِمَ اللّٰہُ اَنَّکُمۡ کُنۡتُمۡ تَخۡتَانُوۡنَ اَنۡفُسَکُمۡ فَتَابَ عَلَیۡکُمۡ وَعَفَا عَنۡکُمۡ ۚ فَالۡـٰٔنَ بَاشِرُوۡہُنَّ وَابۡتَغُوۡا مَا کَتَبَ اللّٰہُ لَکُمۡ ۪ وَکُلُوۡا وَاشۡرَبُوۡا حَتّٰی یَتَبَیَّنَ لَکُمُ الۡخَیۡطُ الۡاَبۡیَضُ مِنَ الۡخَیۡطِ الۡاَسۡوَدِ مِنَ الۡفَجۡرِ ۪ ثُمَّ اَتِمُّوا الصِّیَامَ اِلَی الَّیۡلِ ۚ وَلَا تُبَاشِرُوۡہُنَّ وَاَنۡتُمۡ عٰکِفُوۡنَ ۙ فِی الۡمَسٰجِدِ ؕ تِلۡکَ حُدُوۡدُ اللّٰہِ فَلَا تَقۡرَبُوۡہَا ؕ کَذٰلِکَ یُبَیِّنُ اللّٰہُ اٰیٰتِہٖ لِلنَّاسِ لَعَلَّہُمۡ یَتَّقُوۡنَ ﴿۱۸۸﴾

**అనువాదం:** నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించునప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వున్నాను. నన్ను పిలుచుచు ప్రార్ధించు వాని ప్రార్థనకు నేను సమాధానము ఇచ్చెదను. కనుక వారు సన్మార్గము నవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలెయును. నా యందు విశ్వాసముంచవలెయును. ● ఉపవాస (మాసపు) రాత్రులలో మీ భార్యలతో చేరుట ధర్మ బద్ధము. వారు మీకు వస్త్రములు. మీరు వారికి వస్త్రములు. మీ పట్ల మీరు అన్యాయముగా ప్రవర్తించుచున్నారని అల్లాహ్‌కు తెలుసు. అందుకే అతడు మిమ్ములను అనుగ్రహించి మీకు పట్టున స్వేచ్ఛను ప్రసాదించెను. కనుక మీరిప్పుడు వారిని చేరి అల్లాహ్ మీకు అనుమతించిన దానిని అనుభవించుడు. తినుడు, త్రాగుడు, ఉషోదయ వేళలో వెలుగు రేఖలకు, చీకటి రేఖలకు భేదమేర్పడు నంత వరకు భుజించుడు. అప్పుడు ఉపవాస నియమమును ప్రారంభించి చీకటి పడువరకు పూర్తి చేయుడు. మీరు మస్జిద్‌లలో భక్తి పూర్వకమైన ప్రార్థనలు (ఏతికాఫ్) చేయునప్పుడు వారి దరిచేరకుడు. ఇవి అల్లాహ్ (నియమించిన) పరిమితులు, కనుకనే వారిని మీరు సమీపించకుడు. ఈ విధముగా దుష్టకర్మల నుండి మానవులను రక్షించుటకే అల్లాహ్ తమ ఆజ్ఞలను స్పష్టముగా తెలుపును.

**(బఖరహ్:187-188)**

### ఉపవాసము ఒక ఢాలు వంటింది.

### సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

عَنۡ اَبِیۡ ہُرَیۡرَۃَ رَضِیَ اللّٰہُ عَنۡہُ قَالَ : قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ : قَالَ اللّٰہُ عَزَّ وَجَلَّ : کُلُّ عَمَلِ ابۡنِ اٰدَمَ لَہٗ اِلَّا الصِّیَامَ فَاِنَّہٗ لِیۡ وَاَنَا اَجۡزِیۡ بِہٖ ۔ وَالصِّیَامُ جُنَّۃٌ فَاِذَا کَانَ یَوۡمُ صَوۡمِ اَحَدِکُمۡ فَلَا یَرۡفُثۡ وَلَا یَصۡخَبۡ فَاِنۡ سَابَّہٗ اَحَدٌ اَوۡ قَاتَلَہٗ فَلۡیَقُلۡ : اِنِّیۡ صَائِمٌ ۔ وَالَّذِیۡ نَفۡسُ مُحَمَّدٍ بِیَدِہٖ لَخُلُوۡفُ فَمِ الصَّائِمِ اَطۡیَبُ عِنۡدَ اللّٰہِ مِنۡ رِیۡحِ الۡمِسۡکِ ۔ لِلصَّائِمِ فَرۡحَتَانِ یَفۡرَحُہُمَا ۔ اِذَا اَفۡطَرَ فَرِحَ ، وَاِذَا لَقِیَ رَبَّہٗ فَرِحَ بِصَوۡمِہٖ ۔

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. “ మానవుడు చేపట్టునట్టి ప్రతి పని అతని కోసమే, కాని ఉపవాసము మాత్రం నా కోసం. అందుకు నేనే ప్రతిఫలము అవుతాను అని అల్లాహ్ తెల్పినాడు. అనగా అతని అట్టి సత్కార్యమునకు ప్రతిఫలముగా అతనికి నా దర్శన భాగ్యమును కల్గించెదను. అల్లాహ్ మరల ఇలా తెల్పినాడు: ఉపవాసము ఒక ఢాలు వంటింది. కావున మీలో ఎవరైన ఉపవాసము పాటించుచున్నచో వారు అనవసర విషయాలను మాట్లాడకూడదు. అల్లరి, అరుపులు చేయకూడదు. ఒకవేళ అతనితో ఎవరైన తగాద పడినచో, అతనిని దూషించినచో అందుకు సమాధానముగా నేను ఉపవాసమును పాటిస్తున్నాను అని మాత్రమే చెప్పవలెను. ముహమ్మద్ (స) ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి సర్వశక్తివంతుడైన ఆ అల్లాహు ప్రమాణం! ఉపవాసము పాటించు వారి నోటి నుండి వెలువడు వాసన కస్తూరి కంటే ఎంతో పవిత్రమైనది, సుగంధమైనది. ఎందుకనగా అతడు అల్లాహ్ కొరకు ఈ స్థితిని ఎంచుకున్నాడు. ఉపవవాసము పాటించు వారి కొరకు రెండు ఆనందంలు గలవు. అతనికి మొదటి ఆనందం అతడు ఉపవాసమును విడుచునప్పుడు కల్గుతుంది. రెండవ ఆనందము ఉపవాసముల వలన అతడు అల్లాహ్ తాలాను కలుసుకున్నప్పుడు కల్గుతుంది.

**(బుఖారి కితాబు స్సౌమ్, బాబ్ హల్ యఖూలు ఇన్ని సాయిమున్ ఇజా షుతిమ)**

**నా పరిస్థితిని చూసినచో మృత్యువు సమీపనంకు చేరుకున్నప్పుడే ఉపవాసంను వదిలివేయాలని ఉన్నది. ఉపవాసములను వదిలి వేయకూడదని మనస్సు చెబుతుంది. ఇవి చాలా శుభప్రదములైన రోజులు మరియు అల్లాహ్ తాలా అనుగ్రహాలు, కారుణ్యాలు అవతరించు నట్టి రోజులు.**

### సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలు:

“ **రమజ్** అనే పదానికి సూర్యుని తాపం అని అర్థం. రమజాన్‌లో మానవుడు అన్నపానియాలను మరియు అన్ని రకాల శరీర అనుభూతులను వదిలి వేసి, అల్లాహ్ తాలా ఆదేశానుసారం (ఆధ్యాత్మిక) ఒక ఉత్సాహంను మరియు ఉత్తేజంను పెంపొదించు కుంటాడు. కావున ఇట్టి ఆధ్యాత్మిక ఉత్తేజం మరియు శారీరక తాపంల కలయికలే రమజాన్ అనబడుతుంది. నిఘంటువు విశ్లేషకులు ఈ మాసం వేసవి కాలంలో ప్రారంభమైనది కావున దీనిని రమజాన్‌గా పిలుచుకుంటున్నారు అని పేర్కొన్నారు. నా దృష్టిలో ఇది సరికాదు. ఎందుకనగా అరబ్ ప్రాంతానికి ఈ ప్రత్యేకత లభించదు. కాని ఆధ్యాత్మికపరంగా రమజ్ అనే పదాన్ని చూసినచో ఆధ్యాత్మిక ఉత్సాహం, ఆసక్తి మరియు ధార్మిక ఉత్తేజం అనే అర్థాలు వస్తాయి. అదే విధముగా రాళ్ళు వేడెక్కునట్టి తాపంను కూడ రమజ్ అనే పిలుస్తారు. ”

**(మల్ఫూజాత్, సంపుటి 1, పేజి 194, ప్రచురణ 2018, ఖాదియాన్)**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు:**

“ రమజాన్ మాసం చాలా శుభప్రదమైన మాసం, దుఆల ఆమోదిత మాసం. నా పరిస్థితిని చూసినచో మృత్యువు సమీపనంకు చేరుకున్నప్పుడే ఉపవాసంను వదిలివేయాలని ఉన్నది. ఉపవాసములను వదిలి వేయకూడదని మనస్సు చెబుతుంది. ఇవి చాలా శుభప్రదములైన రోజులు మరియు అల్లాహ్ తాలా అనుగ్రహాలు, కారుణ్యాలు అవతరించు నట్టి రోజులు. ”

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 83, ప్రచురణ 2018, ఖాదియాన్)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మస్జిద్ ఫజల్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా రేపు యు.కే జమాఅత్ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ముస్లిమేతరులను, పొరుగువారిని, అన్యులను కూడ అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. మస్జిద్ ఫజల్‌కు ఒక చరిత్ర ఉన్నది. అనగా క్రైస్తవ దేశంలో అహ్మదియ్య జమాఅత్ తరుపున నిర్మించబడిన మొట్టమొదటి మస్జిద్ ఇది. ఆ తరువాత ఇక్కడి నుండే ఇస్లాం యొక్క నిజమైన బోధనలు మరియు ప్రచారం ప్రజలలోకి విశృతముగా చేరుకోవడం ప్రారంభమైనాయి.

ఈ రోజు ఇంగ్లాండ్‌లో మరియు లండన్‌లో అదే విధముగా పాశ్చాత్య దేశాలలో ముసల్మానులకు చెందిన అనేక మస్జిద్‌లు ఉన్నాయి. కాని లండన్‌కు చెందిన ప్రపథమ మస్జిద్ యొక్క భిరుదును మస్జిద్ ఫజల్‌కే దక్కింది. కాని అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ల నుండి వెలువడుచున్నట్లుగా మరియు ప్రతి ఒక్కరికి ప్రేమా, అభిమానం, శాంతి, సామరస్యతలతో కూడిన సందేశం అందుతున్నట్లుగా ఈ ముసల్మానులకు చెందిన మస్జిద్‌ల నుండి ఇస్లాం యొక్క సుందరమైన బోధనలు ప్రపంచంలో వ్యాపించడం లేదు, లేదా కనీసం ఈ పాశ్చాత్య దేశాలలో కూడ వ్యాపించడం లేదు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశము, ఆకాంక్ష, దుఆ, శుభవార్త. ఈ పనిని కొనసాగించుటకే నేడు అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ మరియు బ్రిటన్‌లోనే కాకుండా ప్రపంచపు అనేక దేశాలలో అమెరికాలో మరియు ఇతర పశ్చిమ దేశాలలో కూడ ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని చేరవేస్తున్నది. ఈ క్రమంలోనే మస్జిద్ ఫజల్ ప్రారంభోత్సవం కూడ ఈ లక్ష్యంను నెరవేర్చుటకే చేయడం జరిగింది.

కావున మనం మన పరస్పర విభేదాల వలన ఒకరు మరొకరితో తగువులాడు కొనునట్లు ఉండకూడదు, అల్లరులకు కారకులు కాకూడదు. మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. విభేదాలు ఉంటాయి. ప్రపంచంలో విభేదాలు పెద్ద సమస్యయే కాదు. విభేదాలు లేకపోవడం అనేది అసాధ్యం. విభేదాలు కూడ కారుణ్యతకు సంకేతమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఇదిచాల మంచి విషయం. నష్టాన్ని కల్గించవు. కాని దానిని భరించకపోవడమే చాలా చెడ్డగుణం.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 అక్టోబర్ 2024, ( 18 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

మస్జిద్ ఫజల్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా రేపు యు.కే జమాఅత్ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ముస్లిమేతరులను, పొరుగువారిని, అన్యులను కూడ అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. మస్జిద్ ఫజల్‌కు ఒక చరిత్ర ఉన్నది. అనగా క్రైస్తవ దేశంలో అహ్మదియ్య జమాఅత్ తరుపున నిర్మించబడిన మొట్టమొదటి మస్జిద్ ఇది. ఆ తరువాత ఇక్కడి నుండే ఇస్లాం యొక్క నిజమైన బోధనలు మరియు ప్రచారం ప్రజలలోకి విశృతముగా చేరుకోవడం ప్రారంభమైనాయి. నేడు మన వ్యతిరేకులు అహ్మదియ్య జమాఅత్ ఆంగ్లేయులు నాటిన మొక్క అని మనపై ఆరోపణలు చేస్తుంటారు. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా, వారి నాటిన మొక్క ద్వారనే నేడు వారికి, ఈ పాశ్చాత్య దేశ ప్రజలకు వారి మతపరమైన లోపాలను వారి దేశంలోనే తెలియపరుస్తూ ఇస్లాం యొక్క అందమైన బోధనలను గూర్చి ప్రచారం చేస్తున్నది. కాని మనపై ఆరోపణలు చేసేవారికి మాత్రం ఇలాంటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు భాగ్యము మాత్రము లభించడం లేదు. హాఁ మస్జిద్ ఫజల్ నిర్మాణంనకు ముందు ఓకింగ్‌లో ఒక మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. కాని దానిని మాత్రం ప్రముఖ విమర్శకుడు జి. డబ్ల్యు లెంటర్ నిర్మించాడు. ఇతడు లాహోర్‌లోని ఓరియంటల్ కళాశాలలో ప్రిన్సిఫల్ స్థాయి నుండి పదవి విరమణ పొందాడు. ఆ తరువాత ఇంగ్లాడ్‌కు తిరిగి వచ్చాడు. 1889 లో ఓకింగ్ ప్రాంతంలో ఒక మస్జిద్‌ను నిర్మింపజేశాడు. ఆశ్చర్య కరమైన విషయమేమనగా ఆ సంవత్సరమే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపించ బడింది. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు అహ్మదియ్య జమాఅత్‌ను ప్రారంభించారు. ఈ ప్రముఖ ప్రొఫేసర్ తూర్పుదేశాల విజ్ఞానంతో కూడిన ఒక సంస్థను కూడ ఈ మస్జిద్‌తో ప్రారంభించాడు. ఫలితముగా ముసల్మానులు ధార్మిక విద్యను అభ్యసించగలరు మరియు వారు తమ ప్రార్థనలను కూడ చేసుకోగలరని భావించాడు. ఈ మస్జిద్ నిర్మాణం కోసం చాలా పెద్ద నగదును భూపాల్‌ను పాలిస్తున్న షాజహాఁ భేగం ఇచ్చారు. అందువలన వారి పేరునే ఆ మస్జిద్‌కు నామకరణం చేయడం జరిగింది. మొత్తానికి ఆ ప్రొఫేసర్ గారు 1899లో మృతి చెందాడు. ఫలితముగా ఆ మస్జిద్ కూడ మూతపడింది. దానిని నిర్వహించేవారు ఎవరు లేకుండెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్హు గారి కాలంలో ఖ్వాజా కమాలోద్దీన్ గారు ఇక్కడికి వచ్చారు. వారు ఆ మస్జిద్‌ను తెరిపించుటకు ప్రయత్నించారు. విజయాన్ని సాధించారు. ఆ సందర్భములో వారు " ఈ మస్జిద్ కొరకు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. దానికి నన్ను పర్యవేక్షకుడిగా నియమించారు. ఈ మస్జిద్‌లో మరల ప్రార్థనలు ప్రారంభించ బడ్డాయి" అని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్హు గారికి ఒక లేఖ వ్రాసారు. ఆ మస్జిద్‌ను తెరిచినప్పుడు ఖ్వాజా కమాలోద్దీన్ సాహెబ్‌తో పాటు చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ గారు కూడ ఆ మస్జిద్‌లోకి ప్రవేశించారు. మస్జిద్‌లోకి చేరుకోని వారు నఫిల్ నమాజ్ చదివారు. చాలా దుఆలు చేశారు. కొంత కాలం తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు ముబల్లిగ్‌ల కోసం పిలుపునిచ్చారు. కాని వారికి ఖర్చులు చెల్లించే పరిస్థితులు లేకుండెను. అయినా కూడ ఏదో ఒక విధముగా చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి గారు అక్కడికి చేరుకున్నారు. అలా వారు ఖ్వాజా సాహెబ్‌తో కలిసి కొంత కాలం పని చేశారు. ఈ క్రమంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు మృతి చెందారు. ఆ తరువాత ఖ్వాజా సాహెబ్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి బైఅత్ చేయలేదు. అందువలన చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ రజి గారు వారిని విడిచిపెట్టి వేరొక ప్రాంతానికి వెళ్ళిపోయారు. మొత్తానికి ఇది ఓకింగ్‌కు చెందిన మస్జిద్. కాని ముస్లిం వర్గానికి చెందిన లేదా అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన ఏదేని మస్జిద్ ఉన్నచో అది మస్జిద్ ఫజల్‌యే.

ఈ రోజు ఇంగ్లాండ్‌లో మరియు లండన్‌లో అదే విధముగా పాశ్చాత్య దేశాలలో ముసల్మానులకు చెందిన అనేక మస్జిద్‌లు ఉన్నాయి. కాని లండన్‌కు చెందిన ప్రపథమ మస్జిద్ యొక్క భిరుదును మస్జిద్ ఫజల్‌కే దక్కింది. కాని అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ల నుండి వెలువడుచున్నట్లుగా మరియు ప్రతి ఒక్కరికి ప్రేమా, అభిమానం, శాంతి, సామరస్యతలతో కూడిన సందేశం అందుతున్నట్లుగా ఈ ముసల్మానులకు చెందిన మస్జిద్‌ల నుండి ఇస్లాం యొక్క సుందరమైన బోధనలు ప్రపంచంలో వ్యాపించడం లేదు, లేదా కనీసం ఈ పాశ్చాత్య దేశాలలో కూడ వ్యాపించడం లేదు. అల్లాహ్ తాలా అనుగ్రహం ఏమిటనగా అహ్మదియ్య యొక్క ప్రత్యేకత ఏమిటనగా జమాఅత్ ఎవరి నుండి కూడ ఎలాంటి ఫండ్‌ను సేకరించదు. కాని పాశ్చాత్య దేశాలలో ఉన్నటు వంటి మిగిలిన మస్జిద్‌లన్నియు కూడ ప్రభుత్వపు సహకారంతో లేదా ఇస్లామీయ దేశాల సహాయంతో నిర్మించబడినవే. వాటి ఖర్చులు కూడ ప్రభుత్వాల నుండే చెల్లించబడుతున్నాయి. నిజం చెప్పదలచినచో నేటికి కూడ ఆ మస్జిద్‌లకు ప్రభుత్వాల నుండి ఫండ్ లభిస్తుంది. ఇక్కడ ఏర్పడినటు

వంటి ముస్లిం సంస్థలకు కూడ ఇక్కడి ఇంగ్లాండ్ ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయం లభిస్తుంటుంది.

అహ్మదియ్య జమాఅత్ యొక్క ప్రత్యేకత ఏమిటనగా జమాఅత్‌కు చెందిన మస్జిద్‌లు ప్రజల చందాలతో, త్యాగాలతో నిర్మించబడుతాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇంగ్లాండ్ జమాఅత్ సభ్యుల త్యాగాల వలన పదుల సంఖ్యలో మస్జిద్‌లను నిర్మించడం జరిగింది. పశ్చిమ దేశాలలో కూడ అసంఖ్యాకమైన మస్జిద్‌ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

మొత్తానికి ఈ రోజు నేను మస్జిద్ ఫజల్‌ను గూర్చియే ప్రస్తావించెదను. ఈ ప్రస్తావనకు ఉన్న ప్రాముఖ్యత ఏమిటనగా, నేడు మనం ఈ కార్యక్రమమును 100 సంవత్సరాలు పూర్తి అయినందున చేసుకుంటున్నాము. మనం మస్జిద్ యొక్క లక్ష్యాన్ని నెరవేర్చినప్పుడే మనకు ఈ కార్యక్రమము యొక్క ప్రయోజనం లభిస్తుంది. ఆ లక్ష్యమేమనగా, నమాజ్‌లు చేయువారితో మస్జిద్ నిండాలి. తమ స్థితి గతులను మార్చుకోవాలి. అల్లాహ్ తాలాతో అనుబంధాలను పెంచుకోవాలి. తమ సంతానాన్ని మస్జిద్‌తో అనుసంధానం చేయాలి. మనం ఇస్లాం హక్కులను చెల్లించవలెను. కావున వీటిని ప్రతి అహ్మదీయుడు గుర్తుంచుకోవాలి. అంతేగాని కార్యక్రమము చేపట్టి, విద్యుత్ కాంతులను వెలిగించి సంతోషపడవద్దు. వాస్తవానికి ఆ మస్జిద్ యొక్క హక్కును చెల్లించవలెను. మస్జిద్ చరిత్రను చూడాలి. ఆ చరిత్రను అధ్యాయణం చేయాలి. ఆ తరువాత తమ స్థితిగతులను చూసుకోవాలి. ఈ క్రమంలోనే నేను తెల్పునట్టి ప్రాథమిక విషయమేమనగా, పశ్చిమ దేశాలలో ఇస్లాం వ్యాపిస్తుందని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చాలా చోట్ల తెలిపారు. మన ప్రచార కార్యక్రమాలకు కూడ ఆ అంశమే పునాది. ఒకచోట ఇస్లాం పాశ్చాత్య దేశాలలో విస్తరించు అంశంను గూర్చి ఒక దివ్య స్వప్నంను ఆధారం చేసుకొని హుజూర్ (అ) ఇలా తెలిపారు. పశ్చిమ దిశ నుండి సూర్యుడు ఉదయిస్తాడు అనే విషయాన్ని కూడమేము విశ్వసించుతాము. కాని ఈ భవదీయుడికి ఒక దివ్య స్వప్నం ద్వార తెలియజేసిన విషయమేమనగా పడమర నుండి సూర్యుడు ఉదయించడం అనగా అనాధిగా అంధాకారం మరియు అవిశ్వాసంలో మునిగి ఉన్నటు వంటి పశ్చిమ దేశాలు సూర్యకిరణాల వంటి (ఇస్లాం ) సత్యతతో ప్రకాశించబడును. ఆ దేశాలు ఇస్లాంలో భాగస్వాములవుతాయి. (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 376–377, ఎడిషన్ 1984) చాలా నమ్మకంగా హుజూర్ అలైహిస్సలాం ఈ విషయాన్ని తెలియజేశారు. అందువలన మనము కూడ నమ్మకాన్ని పెంచుకోవాలి. ఇన్షా అల్లాహ్ తాలా ఈ దేశాలలో కూడ ఇస్లాం వ్యాపించును. మరల హుజూర్ (అ) గారి మరొక భవిష్యవాణి గలదు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. నేను చూశాను. లండన్ నగరంలో నేను ఒక మెంబర్‌పై నిలబడి ఉన్నాను. ఆంగ్ల బాషలో నేను ఎంతో అనర్గళముగా ఇస్లాం యొక్క సత్యతను ప్రసంగించుచున్నాను. ఆ తరువాత నేను చాలా పక్షులను పట్టుకున్నాను. అవి చిన్న చిన్న చెట్లపై వాలుతుంటాయి. అవి తెలుపు రంగులో ఉన్నాయి. వాటి శరీరాలు చాలా సన్నగా ఉన్నయి. కావున నేను ఆ కలను ఈ విధముగా అర్థం చేసుకున్నాను. నిజానికి నేను కాకపోయినా కూడ నా రచనలు వారి వరకు అందుతాయి. ఫలితముగా అనేక మంది సహృధయులు సత్యమును స్వీకరిస్తారు.

వాస్తవానికి నేటి వరకు పశ్చిమ దేశాలు ధార్మిక సత్యములను గూర్చి చాల తక్కువ శ్రద్ధను కనబర్చినాయి. ఒక విధముగా చెప్పదలచినచో అల్లాహ్ తాలా ధార్మిక విజ్ఞాన ఆసక్తిని ఆసియా ప్రజలకు మరియు ప్రాపంచిక పరిజ్ఞానం మొత్తాన్ని అమెరికా, యూరప్ దేశాలకు అనుగ్రహించినట్లుగా ఉన్నది. మరల ఇలా తెలిపారు. ప్రవక్తల పరంపర కూడ మొదటి నుండి చివరి వరకు ఆసియా ప్రాంతంలోనే కొనసాగింది. దైవసన్నిహితుల మహత్యములు కూడ ఈ ప్రాంత ప్రజలకే దక్కినది. ఇప్పుడు అల్లాహ్ తాలా ఈ ప్రాంత ప్రజలపై దృష్టిని కేంద్రీకరించాలనుకున్నాడు. (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 377, ఎడిషన్ 1984) అనగా పశ్చిమ దేశాల ప్రజలపై అల్లాహ్ తన కరుణప్రదమైన దృష్టిని కేంద్రీకరించాడు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశము, ఆకాంక్ష, దుఆ, శుభవార్త. ఈ పనిని కొనసాగించుటకే నేడు అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ మరియు బ్రిటన్‌లోనే కాకుండా ప్రపంచపు అనేక దేశాలలో అమెరికాలో మరియు ఇతర పశ్చిమ దేశాలలో కూడ ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని చేరవేస్తున్నది. ఈ క్రమంలోనే మస్జిద్ ఫజల్ ప్రారంభోత్సవం కూడ ఈ లక్ష్యంను నెరవేర్చుటకే చేయడం జరిగింది.

నేను ముందుగా తెల్పినట్లుగా ఓకింగ్‌కు చెందిన మస్జిద్‌లో ముందుగా ఖ్వాజా కమాలోద్దీన్ సాహెబ్ అడుగు పెట్టారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అనుహ్ మృతి చెందిన తరువాత ఏర్పడిన ఖిలాఫత్ బైఅత్ వారు చేయలేదు. అందువలన అప్పటి వరకు వారితో ఉన్నటు వంటి చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి ఆపై వారితోకలిసి పనిచేయడాన్ని ఇబ్బందిగా భావించారు. చివరికి వారి నుండి వేరుపడి మరొక ప్రాంతానికి వెళ్ళి జమాఅత్ సందేశాన్ని ప్రచారం చేయడం ప్రారంభించారు. సందేశాన్ని అందించసాగారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి విజయం లభించింది. మొత్తానికి మనం చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ గారిని జమాఅత్ యొక్క ప్రప్రథమ ముబల్లిగ్‌గా చెప్పుకోవచ్చును. వారు ముబల్లిగ్ గానే ఇక్కడికి వచ్చారు. అందరికంటే మొదటి ప్రతిఫలము కూడ వారికే దక్కింది. ఆ ఫలము పేరు మిస్టర్ కోరియా. వీరు ఒక జర్నలిస్ట్. వీరు ముసల్మానులైనారు. ఆ తరువాత సుమారు 12 మంది వరకు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. చౌద్రీ సాహెబ్ గారి ప్రచారం ఎక్కువగా ప్రసంగాల రూపంలోనే కొనసాగేది. వారు రజి ఇస్లాం సందేశాన్ని అనేక ప్రాంతాలలో ఉన్నటు వంటి క్లబ్‌లలో, సొసైటీలలోకి వెళ్ళి ప్రసంగాలు చేసేవారు. ఆ తరువాత ఖాదియాన్ నుండి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి గారిని వెనుకకు పిలిపించారు. ఆపై ఖాజి అబ్దుల్లాహ్ సాహెబ్ రజి గారిని ముబల్లిఘ్‌గా పంపించారు. వారు కూడ ఇక్కడ కొంత కాలం పనిచేశారు. వారు కూడ అనుచరులే. ఆ రోజులలో ప్రపంచ యుద్ధం మొదలైనది. అట్టి పరిస్థితులలో ప్రచారం చేయడం చాలా కష్టమైన పని. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది. ప్రచారానికి చాలా ఇబ్బంది ఎదురయ్యేది. అయినా కూడ వీరు ప్రచారం చేస్తుండేవారు. ఖాజి సాహెబ్ గారి కాలంలో శాశ్విత మిషన్ హౌజ్ నిర్మాణం కోసం స్టార్‌స్ట్రేట్‌కు చెందిన భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. చరిత్రలో ఇలా గలదు. ఖాజి రజి సాహెబ్ ఉన్నా కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారిని ముబల్లిఘ్‌గా పంపించారు. వారు అక్కడ 1917 నుండి జనవరి 1920 వరకు బస చేశారు. 1919లో మరల చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి మరియు మౌల్వీ అబ్దుర్రహీం సాహెబ్ నయ్యర్‌లను ఇక్కడికి పంపించారు. వారు ఇరువురు నిస్వార్థముగా సేవలందించారు. అహ్మదియ్య ప్రచారం చేశారు. 1920లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ రజి గారిని మస్జిద్ నిర్మాణం కోసం ఇంగ్లాండ్‌లో భూమిని కొనుగోలు చేయమని ఆదేశించారు. అదే విధముగా ఒక శాశ్విత మిషన్ హౌజ్‌ను నిర్మించి ప్రచార కార్యక్రమాలను ప్రారంభించాలనుకున్నారు. ఇందుకోసం పూర్తిస్థాయిలో కృషి చేశారు. 2200ల ఫౌండ్‌లతో పట్నీ ప్రాంతంలో భూమిని కొనుగోలు చేయడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు డెల్‌హౌజీలో ఉన్నప్పుడు ఈ విషయం తెలిసింది. హుజూర్ రజి గారు అక్కడ పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ నిర్మించబడే మస్జిద్‌కు మస్జిద్ ఫజల్ అని నామకరణం చేశారు. ఆ తరువాత మస్జిద్ నిర్మాణం కోసం ఎక్కువగా నగదును సమకూర్చడం కోసం చందాలను సేకరించాలని ప్రోత్సహించారు. ఈ భూమిని హజ్రత్ చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి గారు ఒక యూదుడి నుండి కొనుగోలు చేశారు. మనకు తెలిసిన విషయమేమనగా ఇప్పుడు అక్కడ ఒక నూతన భవనాన్ని నిర్మించారు కాని ఆ సమయంలో అక్కడ ఒక భవనం ఉండేది. సుమారు ఒక ఎకరం భూమి అది. ఆ మస్జిద్ నిర్మాణం ఏ విధముగా ముందుకు సాగింది, నిర్మాణం ఎలా పూర్తి అయినది అనే విషయాలను గూర్చి చరిత్రలో ఇలా గలదు. 1924వ సంవత్సరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న సమయంలో గౌరవనీయులైన నిర్వాహకులకు ఒక ఆలోచన వచ్చింది. ఈ ప్రపంచ స్థాయి ప్రదర్శనతో పాటు ప్రపంచంలో ఉన్నటు వంటి వివిధ మతాలను కూడ ప్రదర్శించినచో బాగుంటుంది. పశ్చిమ దేశాల ప్రజలకు క్రైస్తవ ధర్మం గురించి తెలుసు కావున దానిని ప్రక్కన పెట్టి, ఇతర మతాల బోధనలను గూర్చి తెలుసుకోవాలనుకున్నారు. ఈ క్రమంలో ఆయా మతాల ప్రతినిధులను లండన్ ఆహ్వానించి, వారితో ప్రసంగాలు చేయించాలి అని అనుకున్నారు. ఇందుకోసం వారు మౌల్వీ అబ్దుర్రహీం సాహెబ్ నయ్యర్‌ను అప్పుడు వారు అక్కడ ముబల్లిఘ్‌గా కొనసాగుతున్నారు. కావున వారిని అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలియజేయుటకు ప్రసంగించాలని ఆహ్వానించారు. మౌలానా నయ్యర్ గారు ఈ విషయాన్ని ఖాదియాన్‌కు తెలియజేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి వారి ఆహ్వానమును స్వీకరిస్తూ ఇలా అన్నారు. ఇస్లాం విశిష్టతలను గూర్చి తెలియజేయుటకు ఖాదియాన్ నుండి ఒక ప్రతినిధిని పంపిస్తున్నాము. ఆపై హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు స్వయముగా ఒక వ్యాసాన్ని రచించడం ప్రారంభించారు. ఆ వ్యాసంలో ఇస్లాం యొక్క విశిష్టతలను గూర్చి పేర్కొనడం జరిగింది. నిజమైన ఇస్లాం బోధనలను పేర్కొన్నారు. ఈ ప్రసంగం కొరకు ఒక విజ్ఞాన వంతమైన పుస్తకమే సిద్ధమైనది. హుజూర్ రజి వ్రాసి ఇచ్చారు. ఆ పుస్తకం అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం పేరుతో ప్రచురించడం జరిగింది. మొత్తానికి ఆ తరువాత జమాఅత్ ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి, హజ్రత్ అబ్దుర్రహీం సాహెబ్ దర్ద్ రజి గార్లు ఇలాంటి సందర్భాలలో ఒకరిని ప్రతినిధి పంపించే బదులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్వయముగా మరియు కొంత మంది మిత్రులు పాల్గొన్నచో బాగుటుంది

అనే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆ తరువాత హుజూర్ రజి స్వయముగా ఇంగ్లాండ్‌కు వెళ్ళాలని, హుజూర్ రజి గారు దిమిష్కస్ మరియు ఈజిప్ట్‌లను పర్యటిస్తూ యూరప్ చేరుకుంటారని, కొంత మంది మిత్రులను తోడుగా తీసుకవెళ్ళుతారని, వారిలో చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ సాహెబ్ రజి, హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ సాహెబ్ రజిలు కూడ పాల్గొంటారని  తీర్మాణించడం జరిగింది. వీరు ఇరువురు అనగా హజ్రత్  మిర్జా షరీఫ్ అహ్మద్ సాహెబ్ రజి మరియు చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ సాహెబ్ రజి తమ ఖర్చులతో ఇక్కడికి వచ్చారు. అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారు కూడ తమ ఖర్చును తామే భరించారు. మొత్తానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి దిమిష్కస్ మరియు ఈజిప్ట్ నుండి ప్రయాణిస్తూ, ఇటలీ, స్విర్జలాండ్, ఫ్రాన్స్ మార్గం ద్వారా ఇంగ్లాండ్‌కు చేరుకున్నారు. 22ఆగష్టు 1924వ తేదిన ఇక్కడికి చేరుకున్నారు. ఇక్కడ కూడ ఒక ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకున్నది. ఈ పర్యటనను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజికు ముందుగానే ఒక కల వచ్చింది. అందులో హుజూర్ రజి ఇంగ్లాండ్‌కు చెందిన ఒక సముద్ర తీరంలో హుజూర్ రజి అడుగు మోపారు. అక్కడ ఒక కర్రతో చేయబడిన దిమ్మెపై కాలు పెట్టి ఒక విజయం సాధించిన సైన్యాధిపతిగా నలువైపులకు చూస్తున్నారు. అంతలోనే ఒక పిలుపు వినిపించింది. విలియం దీ కంక్యూరర్ (అనగా విలియం గొప్ప మహా వీరుడు) . మొత్తానికి ఇంగ్లాండ్‌కు చెందిన ఆధ్యాత్మిక విజయం హుజూర్ రజి గారి ఇంగ్లాండ్ ఆగమనంతో ముడిపడి ఉన్నది. ఇప్పుడు అది బహిర్గతమవుచున్నది.

హుజూర్ రజి ఇంగ్లాండ్‌కు చేరుకున్న విషయాన్ని గూర్చి వార్త పత్రికలు చాలా ప్రత్యేకముగా ప్రచురించాయి. హుజూర్ రజి ఓడరేవు నుండి లండన్‌లోని విక్టోరియా స్టేషన్‌కు చేరుకున్నారు. పోర్ట్ నుండి విక్టోరియాకు చేరుకున్నారు. ఇక్కడే హుజూర్ రజి అడుగుపెట్టారు. ఇక్కడి నుండి హుజూర్ మరియు హుజూర్ రజి గారి బృంధం సేయింట్ పాల్‌కు చెందిన అత్యంత వైభవమైన, పెద్దదైన చర్చి ముందుకు చేరుకున్నారు. ఆ తరువాత హుజూర్ రజి ఆ చర్చి ముందు నిలబడి వైభవోపేతుడైన అల్లాహ్‌తో ఇస్లాం మరియు ఏకేశ్వరుడి విజయం కోసం దుఆలు చేశారు. ఆ తరువాత హుజూర్ రజి తమ బృంధ సభ్యులతో కలిసి నగరంలోకి ప్రవేశించారు. హుజూర్ రజి బస చేయడం కోసం ఒక మంచి ప్రాంతాన్ని ముందు నుండే సిద్ధం చేశారు. ఏ భవనాన్ని అయితే అద్దేకు తీసుకోవడం జరిగిందో ఆ భవనం చాలా విశాలముగా ఉన్నది. ధార్మిక సమ్మేళనమునకు చెందిన వ్యాసం, వ్యక్తిగత భేటీలు, బహిరంగా ప్రసంగాలు మరియు ఆ మధ్య కాలంలోనే నిమతుల్లాహ్ ఖాన్ సాహెబ్ గారిని రాళ్ళతో కోట్టి చంపడం వలన వారు వీరమరణం పొందిన వార్త కాబుల్ నుండి అందడం వంటి వాటి వలన అహ్మదియ్య జమాఅత్ చాలా ప్రాచుర్యంను పొందినది. అనేక వార్త పత్రికలు ఆ విషయాలను గూర్చి చర్చించాయి. మొత్తానికి ఆ కార్యక్రమాల తరువాత మస్జిద్‌కు శంకుస్థాపన చేయు ఘట్టం వచ్చింది. ఈ ఘట్టం కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఎంతో గొప్పగా, ఎంతో ఆసక్తి కరముగా పూర్తి గావించబడింది.

మస్జిద్ నిర్మాణంను గూర్చి చరిత్రలో ఈ విధముగా లిఖించడం జరిగింది. ఇంగ్లాండ్‌లో ప్రచార కార్యక్రమం ప్రారంభమవడంతోనే  హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హుకు మస్జిద్ నిర్మించాలనే ఆలోచనలు కల్గినాయి. ఎందుకనగా అక్కడ అద్దే వలన పదే పదే సెంటర్‌లను మార్చుతూ పోయినచో ప్రచారానికి తీవ్ర నష్టం కలుగవచ్చును.  మొత్తానికి జమాఅత్‌కు చెందిన ఒక కేంద్రము ఉండాలి. ఒకచోట నుండి మరొక చోటుకు అద్దే భవనాలలో మారుతుండడం వలన, స్థిరముగా ఉండలేక పోవడం వలన ప్రభావం తగ్గిపోతుంది. అందువలనే హుజూర్ రజి మొత్తానికి కేంద్రమును నిర్మించాలని నిర్ణయించుకున్నారు. కాని ఈ పనిని చూసినచో చాలా కష్టముతో కూడినట్లుగా కనిపించసాగింది. ఇందుకోసం 1919 వరకు ఎలాంటి ఆచరణాత్మక ప్రణాళికను రూపొందించలేదు. నగదును సమకూర్చుకోవడం, లండన్‌లోనే భూమిని కొనుగోలు చేయడం, తగినంత భూమి దొరకడం, గౌరవప్రదనీయులు ఉండే ప్రాంతంలో దొరకడం, ఎలాంటి చట్టపరమైన ఆటంకాలు లేకుండా ఉండడం,  నిబంధనలు ఉండకూడదు వంటి ఆంశాలు భవనాలను, భూమిని కొనుగోలు చేయుటలో, తమకు అనుగుణముగా భవనాలను నిర్మించుకోవడంలో తీవ్ర ఆటంకముగా నిలిచాయి. ఈ షరతులన్ని పూర్తిగావించబడాలి. ఆపై ఆ మస్జిద్ నిర్మాణం మరియు పర్యవేక్షణలో కూడ అన్నింటిని మించి ప్రజల ఆకర్షణను ఆకట్టుకోవడం వంటి ఆంశాలు కూడ ఈ ప్రయత్నంలో అవరోధాలుగా నిలువసాగాయి. కాని అల్లాహ్ తాలా ఏర్పాట్లన్నింటిని ఎంతో గొప్పగా, ఉన్నతముగా పూర్తి చేశాడు. అన్నిటికంటే ముందు నగదు సమకూర్చడం. ఈ నగదు ఎలా సమకూర్చబడిందనగా, యుద్ధం ముగిసిన తరువాత ఒకానొక కాలంలో ఫౌండ్ విలువ పడిపోసాగింది. ఫౌండ్ విలువ చాలా ఎక్కువగా పడిపోయినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజి గారి మనస్సులో ఈ సందర్భము నుండి ప్రయోజనాన్ని పొందాలనే ఒక ఆలోచన వచ్చింది. హుజూర్ రజి ఈ అవకాశాన్ని అదృష్టముగా భావించారు. కావున 6 జనవరి 1920న జొహర్ నమాజ్ చదివించి తిరిగి వెళ్ళుచున్న క్రమంలో  ఆలస్యముగా వచ్చిన వారు మస్జిద్‌లో నమాజ్ చదవడం వలన తిరిగి వెళ్ళలేక పోయారు. అందువలన హుజూర్ రజి అక్కడే నిలుచున్నారు. ఆ తరువాత కూర్చున్నారు. అక్కడ కూర్చొని హుజూర్ రజి గారు నాజిర్ బైతుల్ మాల్‌తో ఇలా అన్నారు. ప్రస్తుతం 14 నుండి 15 వేల రూపాయలను అప్పుగా తీసుకోని ఇంగ్లాండ్‌కు పంపించినచో బాగుటుంది. ఎందుకనగా ప్రస్తుతం ఫౌండ్ విలువ పడిపోతుంది. కావున అలా నగదు మార్పిడి చేసినచో మనము చాలా ఫౌండ్స్‌ను కొనుగోలు చేయవచ్చును. నాజిర్ బైతుల్ మాల్ కూడ ఈ విషయాన్ని వ్రాసారు. కాని ఆ తరువాత హుజూర్ రజి ఇంటికి చేరుకున్న తరువాత ఆ ప్రకటనకు చివరి రూపాన్ని కల్పించారు. ఫలితముగా హుజూర్ రజి 14 నుండి 15 వేల రూపాయలకు బదులుగా 30వేల రూపాయాలు అని వ్రాసారు. ముందుగా అప్పు తీసుకోని పంపించమని సూచించారు. కాని తరువాత అప్పుకు బదులుగా చందా రూపంలో సమకూర్చమనే పదాన్ని వ్రాసారు. హుజూర్ రజి ఇలా తెలిపారు. నిజానికి అలాగే జరిగింది. ఆ ప్రకటనను వ్రాసి ఆ రోజుయే అసర్ నమాజ్ తరువాత నాజిర్ బైతుల్ మాల్‌కు అందించారు. ఆపై ఇందు కోసం మఘ్‌రిబ్ తరువాత సభ్యులను సమావేశ పర్చండి అని సూచించారు. మస్జిద్ ముబారక్‌లో చాలా తక్కువ ఆవకాశం ఉండెను. పైగా ప్రకటన కోసం సమయం కూడ చాలా తక్కువగా ఉండెను. అయినా కూడ హుజూర్ రజి గారి ఆ మొదటి ప్రకటన వలన 6వేల రూపాయలు చందాగా సమకూర్చబడడం జరిగింది. రెండవ రోజు మహిళలను ఉద్దేశించి ప్రకటించడం జరిగింది. మరల ఆ రోజే అసర్ నమాజ్ తరువాత మస్జిద్ అక్సాలో పురుషులను ఉద్దేశించి ప్రకటించడం జరిగింది.  అలా చివరికి 9 జనవరి 1920 నాటి జుమా ప్రసంగంలో బహిరంగముగా ప్రకటించారు. ఫలితముగా 10 మరియు 11 జనవరి వరకు కేవలం ఖాదియాన్ సభ్యుల చందాయే సుమారు 12 వేల వరకు ప్రోగు అయ్యింది. ఈ పేద జమాఅత్ సభ్యులు, ఖాదియాన్ ప్రజలు ఎంతో త్యాగం చేస్తూ చందాను సమకూర్చారు.

హుజూర్ రజి ఇలా తెలిపారు. ఈ పేద జమాఅత్ ఇంత పెద్ద మొత్తంలో చందా సమకూర్చడం అల్లాహ్ తాలా సహాయ సహకారాలు లేకుండా సాధ్యం కాదు. ప్రస్తుతం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం ఈ చందాతో ముడిపడి ఉన్నదని నేను భావిస్తున్నాను. హుజూర్ ఇలా తెలిపారు. ప్రజల ఉత్సాహం, ఉల్లాసం చూడముచ్చటగా ఉన్నది. ఆ దృశ్యాలను తమ కన్నులతో చూసిన వారే ఆ ఉత్సాహాన్ని సరిగ్గా అంచన వేయగలరు. పురుషులు, స్త్రీలు అందరు ఉత్సాహంలో మునిగిపోసాగారు. త్యాగస్ఫూర్తితో తూలలాడిపోతు చందాలు చెల్లిస్తున్నారు. ఒక బాలుడు కూలి పని చేసుకునే ఒక కష్టజీవి కుమారుడు. ఆ బాలుడు ఇలా అన్నాడు. నేను 13 రూపాయల 50 పైసలను కూడబెట్టాను. ఆ కాలంలో 13 రూపాయల 50 పైసలకు చాలా విలువ ఉండేది. పడిపోయిన ఫౌండ్ విలువను చూసినచో ఆ నగదుతో ఒకటి లేదా ఒకటిన్నర ఫౌండ్‌ను కొనుగోలు చేయవచ్చును.  మొత్తానికి ఆ బాలుడు ఇలా అన్నాడు. నేను 13 రూపాయల 50 పైసలను కూడబెట్టినాను. వాటిని చందాగా చెల్లిస్తున్నాను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. ఏమి కొనుగోలు చేయాలని ఆ బాలుడు ఆ నగదును జమా చేశాడో తెలియదు. కాని ధార్మిక ఉత్సాహం వలన అతడు  దైవ మార్గంలో ఆ నగదును మరియు తన కోరికలను త్యాగం చేశాడు.

మొత్తానికి ఈ త్యాగంలో ప్రజలు అసంఖ్యాముగా పోటిపడసాగారు. మరల హుజూర్ రజి బయటి జమాఅత్‌లైన గుర్దాస్‌పూర్, లాహోర్‌లలో కూడ ప్రకటన చేశారు. ఈ మూడు జిల్లాల నుండి ఈ 30 వేల రూపాయలు జమా అవుతాయని భావించారు. ఆ తరువాత హుజూర్ రజి మరల ఇలా తెలియజేశారు. మిగిలిన జమాఅత్ సభ్యులు ఎక్కడ ఫిర్యాదు చేస్తారో అని నాకు భయం కల్గుతుంది. ఆపై  ఆ ప్రకటనను ఇతర జమాఅత్‌లలో కూడ ప్రకటించారు మరియు నగదు మొత్తాన్ని కూడ పెంచుతూ  ఒక లక్ష రూపాయలను చేశారు. తద్వారా ప్రజలు పుణ్యకార్యంలో పాల్గొంటారని భావించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికు  నేను నా సంకల్పంలో సఫలీకృతుడిని కావాలని మీరు దుఆ చేయండి అని వ్రాసాడు. అతడు ఏదో వ్యాపారం చేస్తున్నాడు. అందుకు కృతజ్ఞతగా ఇంగ్లాండ్‌లో నిర్మించబోయే మస్జిద్‌కు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని పేర్కొన్నాడు. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా తెలిపారు. నేను అతనికి అనుమతిని ఇవ్వలేదు. ఎందుకనగా నేను ఎవరిని కూడ పుణ్యం నుండి దూరం చేయాలనుకోలేదు. మొత్తానికి ఈ నగదు ప్రోగుకావడం మొదలైనది. ఈ నగదును బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఇంగ్లాండ్‌కు పంపించారు. ఆ నగదు ఫౌండ్ రూపంలో 3468 రూపాయలుగా మారిపోయింది. నేటి పరిస్థితులను ఆ నాటి పరిస్థితులను అంచనా వేసి చూడండి!. రూపాయలుగా చూసినచో 52వేల రూపాయలు అవుతాయి. కేవలం ఒక వారం రోజులలోనే జమా అయ్యాయి. ఆ తరువాత మిగిలిన నగదును కూడ

పంపించడం జరిగింది. ఆ విధముగా ఆ రోజులలో ఫౌండ్ విలువ పడిపోవడం వలన కొన్ని రూపాయలలోనే, తక్కువ రూపాయలతోనే ఎక్కువ ఫౌండ్‌లను కొనుగోలు చేయడం జరిగింది. తరువాత ఫౌండ్ విలువ 15 రూపాయాల నుండి 6 రూపాయలకు కూడ పడిపోయింది. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా ఈ మస్జిద్ నిర్మాణం మరియు శంకుస్థాపన వంటి కార్యక్రమాలు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ఇక్కడికి వచ్చిన తరువాత నుండి ప్రారంభమైనాయి.

19 అక్టోబర్ 1924 ఆదివారం రోజున శంకుస్థాపన చేయడమైనది. ఆ నాటి చారిత్రక పుస్తకాలలో ఇలా లిఖించబడింది. 18 అక్టోబర్ 1924నాటి వార్త పత్రికలలో వాతవరణ శాఖ వారు 19 అక్టోబర్ 1924న వాతవరణం పొడిగా ఉంటుంది, సూర్యుడు ప్రకాశిస్తాడు అని ప్రచురించబడింది. కాని అల్లాహ్ తాలా ఆ వాతవరణ ప్రకటనను తప్పును చేశాడు. తన ఉనికికి చెందిన ఒక స్పష్టమైన నిదర్శనాన్ని ఇచ్చాడు. అనగా ఉదయం నుండి వర్షం మొదలైనది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజికు ఈ విషయాన్ని గూర్చి తెలియజేయగా, భయపడవలసిన పని లేదు, మంచియే జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితులలో శంకుస్థాపనకు వచ్చేవారు స్వచ్ఛమైన మనస్సుతో వస్తారు. రేపు వర్షం కురుస్తుంది అని కూడ చెబుతున్నారు. వర్షం కురుస్తుందో లేదో చూద్దాం అని తెలిపారు. మొత్తానికి హుజూర్ రజి " వచ్చే వారు స్వచ్ఛమైన మనస్సు కల్గినవారే వస్తారు, ఇన్షా అల్లాహ్ కార్యక్రమము విజయ వంతం అవుతుంది అని తెలిపారు. చిన్నపాటి గుడారంను వేశారు. అనగా టెంట్ వేశారు. ఆ టెంట్‌లో కూర్చొని ప్రజలు కార్యక్రమాన్ని సులువుగా చూడవచ్చును, వినవచ్చును. అనేక వర్గాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు పంపించారు. వారిలో పార్లమెంట్ సభ్యులు, నాయకులు, అధికారులు, వ్యవస్థపకులు ఉన్నారు. వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. తక్కువ సమయం ఉన్నందున బహుశా అతిథులు తక్కువ సంఖ్యలో వస్తారని భావించారు. కాని చాలా పెద్ద సంఖ్యలోనే అతిథులు పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన రాయబారులు వచ్చారు. మొత్తానికి కార్యక్రమం చాలా విజయవంతమైనది. ఆ కార్యక్రమములో భాగంగా ఎక్కడైతే పునాధి రాయిని వేయాలో అక్కడే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు నిలబడినారు. హుజూర్ రజి నిలబడి ఉండగానే హజ్రత్ హాఫిజ్ రోషన్ అలీ సాహెబ్ రజి రెండు సూరాలను వలైల్ మరియు ఆలాను పారాయణం చేశారు. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ప్రసంగించారు. హుజూర్ రజి ఇలా ప్రసంగించారు. ఈ రోజు మనం ఒక అనూహ్యమైన కార్యక్రమము కోసం ఇక్కడ ఏకమైనాము. అనగా ఒక భవనానికి శంకుస్థాపన చేయడం కోసం ఏకమైనాము. అది కేవలం దైవాన్ని గుర్తుచేయునట్టి, అతని సన్నిధిలో మన భక్తిని చాటుకోవడానికి నిర్మించడం జరుగుతుంది. అతడే ఈ ప్రపంచం మొత్తాన్ని సృష్టించిన దైవం.

ఆ భక్తులు ఏ దేశానికి చెందినవారైనను, ఏ ప్రభుత్వానికి అనుగుణముగా జీవితం కొనసాగించుచున్నను, ఏ భాష మాట్లాడేవారైనను, అక్కడికి చేరుకోని ఒకటే అవుతారు. ఆ ఉనికియే కేంద్ర బింధువు. అతని సన్నిధిలో మానవులందరు పెద్ద వారనైను, చిన్నవారైనను, తెల్లవారైనను, నల్లవారైనను , తూర్పు దిశ వారైనను, పశ్చిమ దిశ వారైనను బేధభావములు ఉండవు. ఎందుకనగా వారు అతని సన్నిధికి చేరువైన కొద్ది విభేదాలు దూరమైపోతాయి. ఐక్యత ఏర్పడుతుంది. కావున ఏ భవనాన్ని అయితే నిర్మించుట కోసం శంకుస్థాపన చేయుటకు మనం ఇక్కడ ఏకమైనామో ఆ ఏకం మన ఐక్యతకు, ఏకాభిప్రాయానికి ఒక సంకేతం. మన ఉనికిలు మనలను మన సృష్టికర్త ఒక్కడే అని, మన లక్ష్యసాధకుడు ఒక్కడే అనే ఆంశవైపు ఆసక్తిని కల్పించుతున్నాయి.

కావున మనం మన పరస్పర విభేదాల వలన ఒకరు మరొకరితో తగువులాడు కొనునట్లు ఉండకూడదు, అల్లరులకు కారకులు కాకూడదు. మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. విభేదాలు ఉంటాయి. ప్రపంచంలో విభేదాలు పెద్ద సమస్యయే కాదు. విభేదాలు లేకపోవడం అనేది అసాధ్యం. విభేదాలు కూడ కారుణ్యతకు సంకేతమని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఇదిచాల మంచి విషయం. నష్టాన్ని కల్గించవు. కాని దానిని భరించకపోవడమే చాలా చెడ్డగుణం. విభేదాలు ఏర్పడినప్పుడు వాటిని భరించకపోవడం. అనగా ఐక్యతకు మించిన ఆకాంక్ష. అనగా ప్రతి ఒక్కరు తాను చెప్పినదానినే వినాలి అని భావించడం. విభేదించకూడదు కేవలం ఏకాభిప్రాయమునే తెలియజేయాలని కోరడం. ఇలా ఉండకూడదు. నిజానికి విభేదాలు కూడ ప్రగతికి మూలం. ఒకవేళ ఈ ఆలోచన మానవునిలో కల్గినచో విజయాలు చాలా దగ్గరికి చేరుతాయి. మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. మానవునిలో సహనం ఉండాలి. విభేదాలు చెడ్డవని ప్రజలు తెల్పుతుంటారు. ఒకవేళ విభేదాలు చెడ్డవైనచో మరి సహనానికి అర్థమేమిటి?. విభేదాలు పొడచూపినప్పుడే సహనం బహిర్గతమవుతుంది. ఏదేని విషయంలో భిన్నాభిప్రాయం ఏర్పడినప్పుడే సహనం బయటపడుతుంది. అప్పుడు మానవుడు సహనంను వహించాలి. అంతేగాని తప్పుడు మార్గంలో ఇతరులకు నష్టాన్ని కల్గించాలని చూడకూడదు. ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

హుజూర్ రజి మరల ఇలా తెలిపారు. ప్రపంచానికి కావలసిన గుణం సహనం. అనగా ప్రజలు విభిన్న అభిప్రాయాలను, విభేదాలను కల్గియున్నప్పటికి పరస్పరం ఒకరిపట్ల మరొకరు ప్రేమానురాగాలతో వ్యవహరించాలి. ఒక వ్యక్తి తను మంచిగా భావించిన అంశం వైపు ఇతరులను ఆహ్వానించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఎందుకనగా ప్రచారం లేకుండా విజ్ఞానంను పెంచుకోలేము. కాని ఇతరుల మనస్సు మారుటకు ముందే వారి భాషను, వారి నడవడికను మార్చాలని చూసే హక్కు ఇతరులకు లేదు. లేదా కొన్ని అంశాలలో వారిపట్ల విభేదాలు ఉన్నందున వారికి నష్టాన్ని కల్గజేయుటకు ప్రయత్నించు హక్కులేదు. బలవంతము చేయడం.వారి భాషను, వారి సాంప్రదాయాలను మార్చడం. ఇది తప్పు. మనస్సు మారిపోవాలి. అంతేగాని బలవంతం చేయడం సరికాదు. మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. మస్జిద్ ఇలాంటి స్ఫూర్తిని నింపడానికే నిర్మించడం జరుగుతుంది. ఇస్లాం మస్జిద్‌కు అల్లాహ్ గృహం అని నామకరణం చేసింది. అనగా పరస్పర విభేదాల కారణంగా అందులో నుండి ఎవరినైన పంపించడం లేదా ఎవరికైన నష్టాన్ని కల్పించడం వంటివి మానవునికి హక్కులేని గృహం. ఎందుకనగా ఇది అల్లాహ్ తాలా గృహం. కాని పాకిస్తాన్ ముల్లాలు మాత్రం ప్రస్తుత రోజులలో మాకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తాము, మాకు ఇష్టం ఉన్నట్లుగా మాట్లాడుతాము అని అంటారు. పైగా అహ్మదీయులను మస్జిద్‌కు వెళ్ళకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు. ఇది ఏ మానవుడి గృహము కాదు. కేవలం అల్లాహ్ తాలా యొక్క గృహం. ఏ విధముగానైతే అతనికి దేవుడే అదే విధముగా అతని :శత్రువుకు కూడ అతడే దేవుడు. ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొన్నాడు. **వ మన్ అజ్‌లము మిమ్మన్ మనఅ మసాజిద ల్లాహి అన్ యుజ్‌కర ఫీహా ఇస్‌ముహూ** (బఖరహ్:115) అనగా అల్లాహ్ తాలాను ఆరాధించడం కోసం నిర్మించిన గృహం నుండి ప్రజలను అడ్డుకోవడం మరియు వారిని ఆరాధనల నుండి దూరం చేయడంను మించిన దౌర్జన్యం మరొకటి లేదు.

నేడు పాకిస్తాన్‌కు చెందిన ముల్లాలు ఇలాంటి దౌర్జన్యంను ఇస్లాం పేరుతో చేస్తున్నారు. మొత్తానికి హుజూర్ రజి ఇలా తెలిపారు. చరిత్రను చూసినచో తెలియున దేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి యమన్ కు చెందిన ఒక క్రైస్తవ బృంధం వచ్చింది. వారు హుజూర్ (స)తో మాట్లాడుతున్న సందర్భములోనే వారి ప్రార్థన సమయం వచ్చింది. కావున వారు బయటికి వెళ్ళి ప్రార్థనలు చేసుకోవడానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతిని కోరారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటకి వెళ్ళి ప్రార్థనలు చేసుకోవలసిన అవసరం లేదు మా మస్జిద్‌లోనే మీరుప్రార్థనలు చేసుకోవచ్చునని తెలిపారు.

ఖుర్ఆన్ కరీం ఆదేశం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నడవడిక ద్వారా నిరూపితమైనదేమనగా, ఇస్లామీయ మస్జిద్‌ల ద్వారములు ఏకేశ్వరుడిని ప్రార్థించే ప్రతి ఒక్కరి కొరకు తెరుచుకొని ఉంటాయి. ఇస్లామీయ మస్జిద్‌లు వివిధ మతాల ప్రజలను ఒకే త్రాటిపైకి తీసుకవచ్చునట్టి కేంద్రాలుగా ఉంటాయి. మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. ఈ స్ఫూర్తితో మరియు ఈ ఆలోచనలతో అనగా ఇప్పుడు ప్రస్తావించిన విషయాలతో మేము అనగా అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఈ మస్జిద్‌ను నిర్మించాలని సంకల్పించుకున్నది. ఇందుకోసమే నేడు ఈ కార్యక్రమమును ప్రారంభిస్తున్నాము. ఈ రోజు నేను శంకుస్థాపన చేయడానికి ముందు మరొక విషయాన్ని కూడ ప్రకటించాలను కుంటున్నాను. మస్జిద్ కేవలం అల్లాహ్ తాలాను ఆరాధించడం కోసమే నిర్మించబడుతుంది. ఫలితముగా ప్రపంచంలో దేవుని పట్ల ప్రేమాభిమానాలు పెరిగిపోతాయి. ప్రజలు కూడ మతం వైపు ఆసక్తిని కనబర్చుదురు. మతం లేకుండా నిజమైన శాంతి, భద్రతలు, నిజమైన ప్రగతి లేదు. ఏకేశ్వరుడైన దైవాన్ని ఆరాధించే ఏ వ్యక్తిని కూడ మేము ఈ మస్జిద్‌లోకి ప్రవేశించ కుండా అడ్డుకోము. కాని ఈ మస్జిద్ నిర్వాహకులు నిర్దేశించిన నిబంధలను పాటించడం షరతు. ఆ షరతు ఏమిటనగా తమ ధార్మిక అవసరాలను తీర్చుకోవడం కోసం ఈ మస్జిద్‌ను నిర్మించుకున్న వారి ప్రార్థనలకు ఎలాంటి భంగం కలుగ కూడదు. ఇదే మత సామరస్యానికి స్ఫూర్తి అని నేను భావిస్తున్నాను. ఆ స్ఫూర్తిని ఈ మస్జిద్ ద్వారా పుట్టించడం జరుగుతుంది. అంతేగాకా ప్రపంచంలో ఉన్నటు వంటి అల్లరులు, అలజడులను దూరం చేసి శాంతి భద్రతలను స్థాపించుటకు తోడ్పడుతుంది. ప్రజలు యుద్ధాలను, తగాదలను వీడి ప్రేమానురాగాలతో కలిసి మెలసి ఉండే రోజులు త్వరలోనే వస్తాయి. పైగా మానవులందరి సృష్టికర్త ఒక్కడే అయినప్పుడు మరి అందరం కలిసి మెలసి సోదర సోదరీమణులుగా జీవించాలనే స్ఫూర్తి కూడ ప్రపంచీకులలో ఏర్పడుతుంది. అంతేగాకా ఒకరు మరొకరి ప్రగతిలో ఆంటకంగా నిలబడుటకు బదులుగా ఒకరు మరొకరి ప్రగతికి సహకరించాలనే ఆలోచనలు వచ్చును. ఎందుకనగా తన కుమారులు పరస్పరం తగువుతాడు కోవాలని ఏ విధముగానైతే ఏ తండ్రి ఆశించడో అదే విధముగా అల్లాహ్ తాలా కూడ ఎన్నడు

తన ప్రాణులు పరస్పరం తగాద పడాలని, యుద్ధాలు చేసుకోవాలని ఆశించడు.

మరల ఇలా తెలిపారు. కేవలం అల్లాహ్ తాలా నుండి దూరం ఉండడం వలనే పరస్పరం యుద్ధ వాతవరణం నెలకొంటుంది. ఇందుకోసమే అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిని ఈ లక్ష్యం కోసమే అవతరింపజేశాడు. అల్లాహ్ తాలాతో దూరంగా ఉండడం వలనే యుద్ధాలు జరుగుతుంటాయి. కావున అందరిని ఏకం చేయడం కోసమే అల్లాహ్ తాలా నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేశాడు. తద్వారా వారు ప్రజలను అల్లాహ్ వైపు మళ్ళించుదురు. పరస్పర విభేదాలను దూరం చేసి, ఒకరి పట్ల మరొకరిలో ప్రేమాభిమానాలను ఏర్పర్చెదరు. ఈ విధముగా అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అన్ని రకాల వారసత్వ యుద్ధాలను, రాజకీయ యుద్ధాలను అంతం చేయుటకు ప్రయత్నిస్తుంది. అన్ని దేశాలలో ఉన్నటు వంటి సహృదయులు ఇట్టి ప్రయత్నంలో అనగా శాంతిని నెలకొల్పడంలో సహాయం ఆందిస్తారని మేము భావిస్తున్నాము. పైగా అట్టి సూచనలు కూడ కనిపిస్తున్నాయి అని హుజూర్ రజి తెలిపారు. ఏ విధముగానైతే ఈ సమయంలో (ఆ కార్యక్రమములో విభిన్న రంగాలకు చెందిన వ్యక్తులు పాల్గొన్నారు) మరల హుజూర్ రజి ఇలా తెలిపారు. వివిధ జాతులకు చెందిన ప్రముఖులు ఈ సమావేశానికి వచ్చారు. దీని ద్వారా తెలియునదేమనగా మనం ఐక్యత కొరకు ఏకమవుతున్నాము. నేడు 100 సంవత్సరాల తరువాత కూడ మనం ఈ దృశ్యాన్నే చూస్తున్నాము. నేడు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహంలో చాలా మంది ప్రజలు, వివిధ మతాలకు చెందినవారు, వివిధ జాతులకు చెందిన వారు ఇక్కడికి వచ్చినచో అహ్మదియ్య జమాఅత్ సమావేశంలో మనం అందరం ఏకమవుతాము అని తమ అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు.

ఆ మస్జిద్‌లో ఆ మస్జిద్‌లోకి వెళ్ళినవారు, మస్జిద్ ఫజల్‌లో నమాజ్ చదవడానికి వెళ్ళినవారు అక్కడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ఒక శిలా ఫలకంపై వ్రాయించి, అమర్చిన ఫలకంను చూసే ఉంటారు. ఆ ఫలకంపై ఇలా వ్రాయబడి ఉన్నది. నేను మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని అహ్మదియ్య జమాఅత్ ఇమాంను, మా ప్రధాన కేంద్రమైన ఖాదియాన్, పంజాబ్, భారతదేశం అయినందున నేను కేవలం దేవుని ప్రీతిని పొందడం కొరకు, దేవుని పేరు ఇంగ్లాండ్‌లో మారుమ్రోగాలనే సంకల్పంతో, మాకు లభించిన శుభముల నుండి ఇంగ్లాండ్ ప్రజలు కూడ శుభముల పొందాలనే ఉద్దేశంతో ఈ రోజు 20 రబీఉల్ అవ్వల్ హిజ్రి 1343న ఈ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తున్నాను. మరియు అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమిటనగా, అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్ స్త్రీ, పురుషులు చేసిన స్వచ్ఛమైన ఈ ప్రయత్నాలను స్వీకరించుగాకా!. ఈ మస్జిద్ ఎల్లప్పుడు నమాజీలతో నిండి ఉండునట్టి ఏర్పాట్లు చేయుగాకా!. శాశ్వితముగా ఈ మస్జిద్‌ను పుణ్యము, ధార్మికత మరియు న్యాయము, ప్రేమా, అభిమానలతో కూడిన ఆలోచనలను వ్యాపింప జేయునట్టి కేంద్రముగా తిర్చిదిద్దును గాకా!. మరియు ఈ ప్రాంతమును హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అహ్మద్ మసీహ్ మౌవూద్ దైవ ప్రవక్త మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతిచాయ, ఉప ప్రవక్త గారి తేజస్సుతో కూడిన కిరణాలను ఈ దేశంలో మరియు ఇతర దేశాలలో వ్యాపింప జేయునట్టి ఆధ్యాత్మిక సూర్యుడిగా మార్చును గాకా!. ఓ అల్లాహ్ ! ఇలాగే చేయుము. 19 అక్టోబర్ 1924.

పైన పేర్కొనబడిన వాక్యము మొత్తం లిఖించబడింది. మీరు చదివి ఉండవచ్చును. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ దుఆలతో ఈ మస్జిద్ ఫజల్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. అనేక వార్త పత్రికలు ఈ విషయాన్ని చాలా ప్రత్యేకతతో ప్రచురించాయి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఉపన్యాసంకు చెందిన అనేక వాక్యములను తమ పత్రికలలో ప్రచురించారు. జమాఅత్ చేయునట్టి ఇట్టి పనిని కొనియాడారు. నేను ప్రస్తావించినటు వంటి ఈ విషయాలు హుజూర్ రజి గారి ఉపన్యాసంలో నుండి సంక్షిప్తముగా సేకరించడం జరిగింది. చాలా వివరముగా ఉపన్యాసం ఉన్నది. మొత్తానికి ఎవరైతే ఆ ఉపన్యాసమును చదవాలనుకుంటారో వారు అసలు ఉపన్యాసమును చదవవచ్చును.

మొత్తానికి ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయినది. రెండు సంవత్సరాల తరువాత 1926లో ఈ మస్జిద్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవం కొరకు షా ఫైసల్ గారు రావలసి ఉండెను. వారు ఆ కాలంలో రారాజుగా కొనసాగుతున్నారు. వారి తండ్రిగారు ఈ కార్యక్రమానికి వెళ్ళమని అనుమతిని ఇచ్చారు. వారికి రావడానికి అనుమతి లభించింది. కాని తరువాత ముసల్మానుల వ్యతిరేకత వలన రారాజు రాలేక పోయారు. ఫలితముగా షేక్ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ గారు ఈ మస్జిద్‌ను ప్రారంభించారు. వారు కూడ ఎంతో స్పష్టముగా "తాను అహ్మదీయుడిని కాను, అయినా కూడ నేను ఇస్లాంకు సేవ చేయాలనుకుంటున్నాను. అందువలనే అన్ని రకాల విభేదాలను ప్రక్కన పెట్టి మనం ఒకరికి మరొకరు సహకరించుకోవలెను అని తెలియజేశారు. మొత్తానికి ఇది వారిలో ఉన్నటు వంటి విశాల దృక్పథం. సదభిప్రాయం. దానిని వారు వెల్లడించారు. అల్లాహ్ తాలా ఇందుకు కూడ వారికి ప్రతిఫలంను అందించుగాకా!.

**(మస్జిద్ ఫజల్ లండన్ చరిత్ర, పేజి 9-14, 18-35, 45-48, 52, 78 మేనజర్ బుక్ డిపో, తాలిఫ్ మరియు ఇషాఅత్ ఖాదియాన్) ( అహ్మదియ్య చరిత్ర సంపుటి 3, పేజి 377, 406)**

మొత్తానికి మస్జిద్ ఫజల్‌కు చెందిన సంక్షిప్త చరిత్ర ఇది. పశ్చిమ దేశాలలో ఇస్లాం ప్రచారం కొనసాగించాలనే ఉద్దేశంతోనే ఈ మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. కావున నేడు మనం నేను ముందుగా తెల్పినట్లుగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భములో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. కావున ఈ కార్యక్రమము ప్రాపంచిక లక్ష్యము కొరకు కాదని గుర్తుంచుకోవాలి. నేను ముందుగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఉపదేశాల ఆధారముగా, మరియు ఉపన్యాసం ఆధారముగా మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి రచనల ఆధారముగా నేను తెల్పినట్లుగా ఈ మస్జిద్ ప్రజలు అల్లాహ్ తాలాను ఆరాధించుటకు ఏకమయ్యే ప్రాంతం కావలెను. ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆరాధన కేంద్రముగా మారవలెను. పరస్పరం ఒకరు మరొకరి హక్కులను చెల్లించుటకు, తమ ఆధ్యాత్మిక సంస్కరణను చేపట్టుకొనుటకు, తమ సుగుణాలను ఉన్నతీకరించుకొనుటకు కేంద్రము కావలెను. నేటి కాలంలో ప్రజలు అల్లాహ్‌ను మర్చిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులలో మస్జిద్ ప్రాధాన్యత చాలా అధికముగా ఉంటుంది. అల్లాహ్ తాలా బోధనలనుసారంగా చూసినచో మానవుని జీవన ముఖ్యోద్దేశం అల్లాహ్ తాలాను ఆరాధించడం. కాని అట్టి ఆరాధనల నుండే మనం దూరమైపోతున్నాము. కావున మనం ఆరాధనల హక్కులను చెల్లించువారలము కావలెననే విషయంకై ప్రయత్నించవలెను. తమ పరిసరాలలో, తమ చుట్టు ప్రక్కలలో ఉన్నటు వంటి ప్రజలను మరియు తమ సంతానాన్ని కూడ నిజమైన జీవితం మరియు మన మనుగడ కేవలం అల్లాహ్ తాలాను ఆరాధించడంలోనే ఉన్నదనే విషయం వైపు ఆహ్వానించాలి. అతని హక్కులను చెల్లించు వారలము కావలెను. అతని ప్రాణుల హక్కులను చెల్లించు వారలము కావలెను. అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొను వారలము కావలెను. అప్పుడే మనం ప్రపంచాన్ని శాంతి, సామరస్యలతో, విజయ మార్గంలో నడిపించ గలము. ఈ ప్రపంచంలో జీవించగలము. లేనిచో అల్లరులు, అలజడులు, విపత్తులు కాకుండా మరేమి మిగలవు. ఈ దృశ్యాలను నేడు మనం చూస్తూనే ఉన్నాము. కావున ఈ లక్ష్యాన్ని ప్రతి అహ్మదీయుడు గుర్తుంచుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. " నీవు దేనినైతే నీ కోసం ఇష్టపడుతావో ఇతరుల కోసం కూడ దానినే ఇష్టపడుము."

**(సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ మన్ ఈమాన్ అన్ యుజీబుల్ అఖీయ మా యుహిబ్బు లి నఫ్‌సిహీ హదీస్ 13)**

ఈ బోధనల దృష్ట్యా ప్రతి అహ్మదీయుడి బాధ్యత ఏమిటనగా, దీనిని ప్రచారం చేయవలెను. ఈ సందేశాన్ని అనగా ఇస్లాం ప్రేమా, అభిమానం, శాంతి సామరస్యలతో కూడిన సందేశాన్ని ఇస్తుందని, కొన్ని విషయాలలో సర్దుకపోతుందని ప్రపంచానికి తెలియ జేయాలి. ప్రపంచంలో వ్యాపింప జేయాలి. ఇదే మానవ జీవన మనుగడకు మూలమని , ఇది లేనిచో ఏమియు లేదని, భవిష్యత్తు తరాలు నాశనం అవుతాయనే, ఈ యుద్ధాల వలన భవిష్య తరాలు వైకల్యంతో జన్మించే ప్రమాధం ఉన్నదని తెలియజేయాలి. ఈ విషయాలను కూడ ప్రజలకు తప్పకుండా తెలియజేయాలి. అల్లాహ్ తాలా మన అందరికి ఇట్టి భాగ్యమును కల్పించుగాకా!. ఈ మస్జిద్ హక్కులను నెరవేర్చుహక్కును కల్పించుగాకా!. ప్రతి మస్జిద్ హక్కును చెల్లించువారలను చేయుగాకా!.

కేవలం ఈ మస్జిద్ ఒక్కటేకాదు. ప్రతి అహ్మదీయుడు అన్ని చోట్ల ఉన్నటు వంటి అన్ని మస్జిద్‌లను జనావాసాలుగా మార్చు హక్కును చెల్లించుటకు ప్రయత్నించవలెను. తద్వారా ప్రార్థనల హక్కులు చెల్లించు వారు అవుతారు. అల్లాహ్ తాలా సందేశాన్ని చేరవేయు హక్కులను చెల్లించిన వారు అవుతారు. ఇస్లాం ప్రచార హక్కును చెల్లించిన వారు అవుతారు. నిజమైన ముసల్మానులు అవుతారు. ఇందుకోసమే అల్లామ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింప జేశాడు. ఈ కాలంలో హుజూర్ (స) గారి సత్య దాసుడిని అవతరింప జేసి ఇస్లాం పునరుద్దరణ కార్యమును మరల ప్రారంభించాడు. ప్రపంచంలో ఇస్లాం మరియు ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రభుత్వాన్ని నెలకొల్పాని , అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచంలో ఎగరవేయాలని అవతరింపజేశాడు. అల్లాహ్ తాలా మనందరికి ఇట్టి భాగ్యమును కల్పించు గాకా!.

ఆమీన్.

# జుమా ప్రసంగము

మానవుడు ఎల్లప్పుడు మనస్సులో దైవభీతిని ఏర్పర్చుకోవాలి. అస్తఘ్‌ఫార్‌లు చేస్తుండాలి. తద్వారా వాటి నుండి కాపాడబడుతాడు. ఒకవేళ మనం ఒక రమజాన్ నుండి మరొక రమజాన్ వరకు సత్కార్యములు చేస్తూ ఉన్నచో, తమ విధులను నెరవేర్చుతూ ఉన్నచో, తమ హక్కులను చెల్లించుచున్నచో, ప్రార్థనల హక్కులను, ప్రజల హక్కులను చెల్లిస్తూ సంవత్సరంలో ఉన్నటు వంటి మిగిలిన మాసాలను గడపనిచో మనం రమజాన్ మాసం నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందలేదని అర్థం.

ప్రజలు నమాజ్‌ల పట్ల అశ్రద్ధను, అలసత్వంను ప్రదర్శించడానికి గల కారణమును చూసినచో నమాజ్‌లో అల్లాహ్ తాలా ఏర్పర్చిన తన్మయం, మాధుర్యంలను గూర్చి వారికి ఎలాంటి అవగాహన లేకపోవడమే ఒక పెద్ద కారణమని తెలుస్తుంది.

నమాజ్ యొక్క ఉద్దేశం, సారంశాం దుఆయే. నమాజ్‌ను చదివిన తరువాత దుఆ చేయడం ద్వారా దాని ముఖ్య ఉద్దేశాలు ఎక్కడి నుండి లభిస్తాయి. ఒక వ్యక్తి రాజదర్బారుకు వచ్చినప్పుడు అతనికి తన అవసరాలను గూర్చి అడిగే అవకాశం ఉంటుంది. కాని అతడు ఆ సమయంలో ఏమి అడుగకుండా తరువాత దర్బార్ నుండి బయటికి వచ్చి తన విన్నపాన్ని వినిపించినచో దాని వలన ఏమైన ప్రయోజనం లభిస్తుందా?.

అదే విధముగా దైవఖైదీలను గూర్చి, జమాఅత్ యొక్క దైవఖైదీల కొరకు దుఆలు చేయండి. పాకిస్తాన్‌లో అహ్మదీయుల పరిస్థితులు చక్కబడడం కోసం దుఆలు చేయండి. ప్రపంచంలోని ఇతర దేశాల పరిస్థితులు కూడ చక్కబడడం కోసం దుఆలు చేయండి. అఫ్ఘానిస్తాన్‌లో కూడ దైవ ఖైదీలున్నారు. వారి కోసం కూడ దుఆలు చేయండి. అల్ జజాయిర్‌లో కూడ దైవ ఖైదీలున్నారు వారి కోసం కూడ దుఆలు చేయండి.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ రమజాన్ మాసంను ఉద్దేశించి మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

రమజాన్ వచ్చింది. ఎవరైతే రమజాన్ నుండి అనుగ్రహాలను పొందడానికి ప్రయత్నించారో వారందరిపై శుభములను వెదజల్లుతూ వెళ్ళిపోతుంది. ఇక రెండు రోజులు మిగిలి ఉన్నాయి. బహుశా కొన్ని చోట్ల మూడు రోజులు ఉండవచ్చును. మొత్తానికి రమజాన్ తన ముగింపుకు చేరుకున్నది. ఒక వివేకవంతుడు, స్వచ్ఛమైన విశ్వాసుడు ఎల్లప్పుడు గుర్తుంచుకునే విషయమేమనగా, గుర్తుంచుకోవలసిన విషయమేమనగా రమజాన్ ముగింపుకు చేరుకోగానే మనం మన చాలా బాధ్యతలలు, విధుల నుండి స్వతంత్రమును పొందినామని భావించకుండా రమజాన్ మనకు ఆయా బాధ్యతలను విధులను నెరవేర్చు విధానాన్ని నేర్పినదని భావించవలెను.

ఆయా విధులను విధింపజేయుటకు, మరియు శాశ్వతముగా విధింపజేయు విధానమును నేర్పించుటకు వచ్చింది. వాటిలో అభివృద్ధిని సాధించుటకు తగు గుర్తులను ఏర్పాటు చేయుటకు వచ్చింది. వాటిని నేర్పిస్తూ తన ముగింపుకు చేరుకున్నది. నిశ్చయముగా ఫర్జ్ ఉపవాసాల మాసం గడిచిపోయింది. కాని మిగిలిన విధులను చెల్లించు ప్రామాణికమును అధిగమించుటకు, వాటిలో ప్రగతిని సాధించు సమయం ఇప్పుడు ప్రారంభమైనది. ఒకవేళ మనం రమజాన్ తరువాత మన విధుల హక్కులను చెల్లించు ప్రామాణికమును ఎలా స్థిరపర్చుకోవాలి అనే వాస్తవాన్ని మర్చిపోయినచో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విధముగా మనం రమజాన్ మాసంను గడపలేదని అర్థం. ఒక హదీస్‌లో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పినట్లు గలదు: 5 పూటల నమాజ్, ఒక జుమా మరొక జుమా వరకు, ఒక రమజాన్ మరొక రమజాన్ వరకు మధ్యలో జరిగిన తప్పిదాలకు పాపవిమోచనంగా నిలుస్తాయి. అందుకు నిబంధన ఏమిటనగా పెద్ద పెద్ద పాపాలు జరుగకుండా జాగ్రత పడ్డాలి.
(సహి ముస్లిం, కితాబుల్ తహారత్, బాబుస్వలాతుల్ ఖమస్.... హదీస్ 552)

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఒకవేళ మానవుడు చిన్న చిన్న తప్పులను గుర్తించనిచో, పాపాలను గమణించినచో, వాటి నుండి కాపాడుకొనుటకు ప్రయత్నించనిచో, ఒకవేళ జరిగినా కూడ ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చేసుకోనిచో అవే నెమ్మది నెమ్మదిగా పెద్ద పెద్ద పాపాలు, తప్పులు అవుతాయి.

కావున ఇక్కడ అర్థమేమనగా, మానవుడు ఎల్లప్పుడు మనస్సులో దైవభీతిని ఏర్పర్చుకోవాలి. అస్తఘ్‌ఫార్‌లు చేస్తుండాలి. తద్వారా వాటి నుండి కాపాడబడుతాడు. ఒకవేళ మనం ఒక రమజాన్ నుండి మరొక రమజాన్ వరకు సత్కార్యములు చేస్తూ ఉన్నచో, తమ విధులను నెరవేర్చుతూ ఉన్నచో, తమ హక్కులను చెల్లించుచున్నచో, ప్రార్థనల హక్కులను, ప్రజల హక్కులను చెల్లిస్తూ సంవత్సరంలో ఉన్నటు వంటి మిగిలిన మాసాలను గడపనిచో మనం రమజాన్ మాసం నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందలేదని అర్థం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి ఆంశాన్ని ఎంతో స్పష్టముగా విడమరుస్తూ మనకు మార్గదర్శకం చేయడం నిజంగా మన అదృష్టం. మీరు మీ ప్రార్థనల హక్కులను చెల్లించండి, ప్రజల హక్కులను చెల్లించండి అని పదే పదే మనకు ఉపదేశించారు. మనం జీవించడానికి ఒక కార్యాచరణను మనకు అందించారు. ఒకవేళ మనం ఆ కార్యాచరణను మన జీవిత భాగముగా మల్చుకున్నచో, అందుకు అనుగుణముగా మనం జీవించుటకు ప్రయత్నించినచో నిశ్చయముగా మనం సత్కార్యములలో, పుణ్యకార్యములలో ప్రగతి చెందు మార్గములలో నడుచువారము అవుతాము. అవి ఒక రమజాన్ నుండి మరొక రమజాన్‌ను కలుపునట్టి మార్గాలు. ఆ మధ్య కాలంలో సంభవించే, చోటు చేసుకునే తప్పులు, పాపముల నుండి రక్షించబడు మార్గాలు. క్షమాభిక్షను పెట్టించు మార్గాలు. నేటి కాలంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన దాసుడు ఒక్కరే మనకు ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా తమ జీవితాలను జీవించమని పదే పదే మనకు హితోపదేశం చేస్తున్నారు. అంతేగాకా ఒకవేళ అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలకు శాశ్వతముగా అర్హులు కావాలనుకున్నచో ఈ మార్గాలను అనుసరించండి అని ఎంతో స్పష్టముగా తెల్పుచున్నారు. కావున వారు (అ) చేసిన హితోపదేశాలలో నుండి కొన్ని హితోపదేశాలను ఇప్పుడు నేను మీ ముందు ప్రస్తావించెదను.

రమజాన్ మాసంలో మనకు ప్రార్థనల వైపు ఆసక్తి పెరుగుతుంది. ఫర్జ్ నమాజ్‌లు మరియు నవాఫిల్ నమాజ్‌లను ప్రత్యేక శ్రద్ధతో సల్పుటకు ప్రయత్నిస్తుంటాము. కాని నమాజ్‌లు ఒక ప్రత్యేక మాసం కొరకు లేదా ప్రత్యేక సమయం కోసం విధిగావించబడలేదని గ్రహించాలి. ప్రతిరోజు 5 పర్యాయముల నమాజ్‌లు వాటి వాటి నిర్ణయిత సమయంలో సంవత్సరంలోని 12 మాసాల పాటు తప్పకుండా సల్పుతూనే ఉండాలి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆంశంను గూర్చి విశ్వాసులకు పదే పదే శ్రద్ధను కల్పించారు. హుజూర్ (స) ఒక సందర్భములో ఇలా తెలిపారు: “ నమాజ్‌ను వదిలి వేయడం వలన మానవుడు అవిశ్వాసానికి, అన్యారాధనలకు దగ్గరవుతాడు.”

(సహి ముస్లిం, కితాబుల్ ఈమాన్, బాబ్ బయానుల్ అత్‌లాఖ్ ఇస్మల్ కుఫర్ అలా మని తరక స్వలాతు, హదీస్ 247)

మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ప్రళయ దినము అన్నింటికన్న ముందు ప్రజల నుండి లెక్కించుకోబడునది నమాజ్. ఒకవేళ ఈ లెక్క సరిగా ఉన్నచోఅతడు సఫలీకృతుడైనాడు. అతనికి మోక్షం లభిస్తుంది.

(సునన్ తిర్మిజి, అబువాబుస్వలాతు, బాబ్ మా జాఅ ఇన్ అవ్వల మా యుహాసిబు బిహీల్ అబ్‌దు... హదీస్ 413)

ఇది నమాజ్ యొక్క ప్రాధాన్యత. ఏదేని ఒక మాసం కొరకు ప్రత్యేకించ బడకుండా ప్రతిరోజు 5 పూటల నమాజ్ వైపు శ్రద్ధ చూపించడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పదే పదే నమాజ్ ప్రాధాన్యతను తెల్పుచూ కూడ ఉపదేశించారు. నమాజ్ అంటే ఏమిటో స్పష్టముగా తెలియజేశారు. నమాజ్‌ను ఏ విధముగా సలుపాలి?. మనం ఏ విధముగా నమాజ్ యొక్క మాధుర్యాన్ని ఆస్వాదించగలము?.ఈ మాధుర్యాన్ని పొందుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా

ప్రేమాభిమానాలను అధికం చేయునట్లుగా నమాజ్‌లు ఉండాలి. అంతేగాని ఏదేని అవసరం ఉన్నప్పుడు లేదా ఏదేని ప్రాపంచిక పరమైన సమస్య ఎదురైనప్పుడు మాత్రమే జానిమాజ్‌ను పర్చుకొని లేదా మస్జిద్‌కు చేరుకొని కొద్ది సేపు దగ్గ కంఠంతో ఏడుస్తూ, దుఆలు చేయడం. ఆ తరువాత సమస్య దూరం కాగానే మరల మర్చిపోవడం, లేదా కేవలం రమజాన్ మాసంలోనే నమాజ్‌లవైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతూ తరువాత మర్చిపోవడం లేదా ఎంత ప్రత్యేక శ్రద్ధను చూపవలెనో చూపకపోవడం చేయకూడదు. ఒకవేళ ఇలా చేసినచో అప్పుడు నమాజ్‌లు గాని ఒక జుమా నుండి మరొక జుమా వరకు సమయం గాని పాప విమోచనకారకాలుగా నిలువవు, హదీస్‌లలో తెల్పబడిన దానిని నేను ఇప్పుడే మీ ముందు ప్రస్తావించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నమాజ్ అంటే ఏమిటి? అనే విషయాన్ని గూర్చి ఇలా విడమర్చి తెలిపారు:.

తెలిపారు: “ ఇదొక ప్రత్యేకమైన దుఆ. కాని ప్రజలు దీనిని ప్రభుత్వానికి చెల్లించు పన్నులుగా భావిస్తుంటారు. ” బలవంతంగా చదువుతుంటారు. “దేవునికి ఇలా బలవంతంగా చదువించుకోవలసిన అవసరం ఏమున్నదో ఆ మూర్ఖులు అర్థం చేసుకోలేక పోతున్నారు. అంతటి స్వయంభువుకు ఇలాంటి అవసరాలు అనగా మానవున్ని దుఆలు, దైవస్మరణలో, దైవత్వంలో లీనం చేయడం వంటివి ఎందుకు ఉంటాయి?.ఒకవిధముగా చూసినచో ఇందులో మానవులకే ప్రయోజనం గలదు. వారు ఈ విధానాన్ని అనుసరించినచో వారు తమ లక్షయాన్ని చేరుకుంటారు. ” తెలిపారు: “నన్ను అతిగా బాధించు విషయమేమనగా, నేడు ప్రార్థనలు, నిష్టాపరతలు, ధార్మికతలపై ్రఅభిమానం లేదు. ”ఇవి అభిమానంతో కూడిన వి. అభిమానం ఉన్నప్పుడే వాటి విధులను సక్రమముగా నెరవేర్చుతాము. “ఇందుకు కారణం ఒక సాధారణమైన విష ప్రభావం ఉన్నది. అందుకే అల్లాహ్ తాలా పట్ల ఉండవలసిన అభిమానం చల్లారిపోతుంది. ” మానవుడు అధికముగా ఆచారాలలో మునిగిపోయాడు. “ఫలితముగా ప్రార్థనలలో రావలసిన మాధుర్యం రావడం లేదు. అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక మాధుర్యాన్ని విశిష్టతను కల్పించని ఏదియు ఈ ప్రపంచంలో లేదు. ఒక రోగి ఏ విధముగానైతే అత్యంత రుచికరమైన పదార్థాన్ని కూడ రుచి హీనముగా, రుచిపచి లేనిదిగా భావిస్తాడో అదే విధముగా ఆయా ప్రజలు దైవారాధనలలో ఎలాంటి మాధుర్యాన్ని, అనుభూతిని పొందడం లేదు. ” మందులు తినడం వలన లేదా నోరు పూత పూయడం వలన రుచి తెలియకుండా పోతుంది. అందువలనే రోగులు తినలేక పోతుంటారు. లేదా అహారంలో లోపాలను చూపిస్తుంటారు. కావున వారు కూడ రోగులను పోలినవారే. “ వారికి వారి జబ్బును గూర్చి చింతన ఉండవలెను. ఎందుకనగా నేను ఇప్పుడే తెల్పినట్లుగా ఈ ప్రపంచ ఏ పదార్థం కూడ అల్లాహ్ తాలా మాధుర్యం, విశిష్టత లేకుండా ఏర్పాటు చేయలేదు. అల్లాహ్ తాలా మానవ జాతిని దైవారాధనలు చేయడం కోసం సృష్టించాడు. అలాంటప్పుడు ఆయా ప్రార్థనలలో వారికి ఎందుకు అనుభూతి, మాధుర్యం లభించడం లేదు. ” తెలిపారు: “ మాధుర్యం అనుభూతి ఉన్నాయి”. అవి లేవని కాదు. “ కాని వాటి మాధుర్యాన్ని పొందే వ్యక్తి కూడ ఉండాలి కదా!. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాఅబుదూన్ (అజ్జారియాత్:57) మానవుడు ఆరాధనల కొరకే సృష్టించబడినప్పుడు తప్పకుండా ఆరాధనలలో అనుభూతి, మాధుర్యం లభించాలి కదా!. ” ఏ లక్ష్యము కొరకు పుట్టించబడ్డారో ఆయా లక్ష్యాన్ని అందుబాటులో ఉంచాలి. “ ఈ విషయాన్ని మనం రోజువారి దృష్టితో, అనుభవంతో పూర్తిగా అర్థం చేసుకోవచ్చును.” మరల ఇలా తెలిపారు: “ఉదాహరణకు చూడండి! ధాన్యం మరియు అన్ని రకాల తినుబండారాలు, పప్పు దినుసులు మానవుని కొరకు సృష్టించబడ్డాయి. ” ఆరగించు నట్టి పదార్థాలన్ని మానవుని కోసమే సృష్టించబడ్డాయి. “ వాటి నుండి వారు అనుభూతిని, మాదుర్యాన్ని పొందడం లేదా?. వాటి రుచిని, మాదుర్యాన్ని తెలుసుకోవడానికి మానవుని నోటిలో నాలుక లేదా?. అందమైన పశు పక్షాదులను, ప్రాణులను, జంతువులను చూసి ఆనందించడం లేదా?. మధురమైన, కమనీయమైన ఆలాపనలతో వారి చెవులు పరవశించడం లేదా?. ప్రార్థనలలో మాధుర్యంలేదని నిరూపించడానికి వారి వద్ద మరేవైన ఆధారాలున్నాయా?.” ప్రతి వస్తువులో మాధుర్యం ఉన్నది. వాటి అన్నింటి నుండి మానవుడు అనుభూతిని పొందుచున్నప్పుడు మరి నమాజ్ నుండి ఎందుకు పొందడం లేదు. తెలిపారు: “బాగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ప్రార్థనలు భారము కాదు, పన్నులు అంతకన్నా కావు. ఇందులో కూడ ఒక అనుభూతి, మాధుర్యం గలదు. ఆ అనుభూతి, ఆ మాధుర్యం ప్రపంచ అనుభూతులు, మాధుర్యాల కంటే ఎంతో గొప్పవి, శ్రేష్టమైనవి.” తెలిపారు. “ఏ విధముగానైతే ఒక రోగి అతి శ్రేష్టమైన రుచికరమైన పదార్థపు మాధుర్యాన్ని పొందలేడో అదే విధముగా దురదృష్ట మానవుడు దైవారాధనల మాధుర్యాన్ని పొందలేడు.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 160, ఎడిషన్ 1984) అలాంటి వారు రోగులతో సమానం. కావున తమ జబ్బుకు చికిత్స చేయించుకోవాలి. అట్టి మాధుర్యాన్ని ఏ విధముగా ఆస్వాధించాలి? అనే ఆంతర్యాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించాలి.

ఏ ఆంశాన్ని గూర్చి మానవునికి అవగాహనయే లేదో, పరిచయమే లేదో దాని మాధుర్యాన్ని ఏ విధముగా ఆస్వాధించగలడు?. ఎవరి జ్ఞానేంద్రీయాలు పనిచేయకుండా పోయాయో వారు ఆయా అనుగ్రహాలను, అట్టి వాటి మాధుర్యం నుండి ఏ విధముగా ప్రయోజనాన్ని పొందగలడు?. అతడు ఏవిధముగా అభిరుచిని పొందగలడు?. మానవుడు ప్రాపంచికంలో మునిగిపోయినచో, వాటిని గూర్చిన చింతనే లేనిచో అట్టి వ్యక్తి రోగితో సమానం.

ఈ సమస్యకు పరిష్కారమును కూడ వారుచూపించారు. తెలిపారు: “ ప్రజలు నమాజ్‌ల పట్ల అశ్రద్ధను, అలసత్వంను ప్రదర్శించడానికి గల కారణమును చూసినచో నమాజ్‌లో అల్లాహ్ తాలా ఏర్పర్చిన తన్మయం, మాధుర్యంలను గూర్చి వారికి ఎలాంటి అవగాహన లేకపోవడమే ఒక పెద్ద కారణమని తెలుస్తుంది. ” అతనికి తెలియకపోవడం “ మరల పట్టణాలలో, గ్రామాలలో ఇంకా అలసత్వాన్ని , బద్ధకాన్ని చూపిస్తుంటారు. 100లో 50 శాతం ప్రజలు పూర్తి భక్తి శ్రద్ధలతో, సంకల్పంతో, స్వచ్ఛమైన అభిమానంతో తమ నిజమైన దైవ సన్నిధిలో మోకరిల్లడం లేదు. ఇలా ఎందుకు జరుగుతుంది? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది.” ఎందుకు మోకరిల్లడం లేదు?. ఎందుకు ప్రార్థనలు చేయడం లేదు?. “వారికి ఆయా మాధుర్యంలను గూర్చి ఎలాంటి అవగాహన లేదు. వారు ఎన్నడు ఆ మాధుర్యాన్ని రుచించలేదు. ఇతర మతాలలో అలాంటి ఆదేశాలు లేవు. అప్పుడప్పుడు మనం మన పనులలో నిమగ్నమై ఉంటాము, అజాన్ పిలుచువారు అజాన్ ఇస్తాడు. ఆ అజాన్‌ను కూడ వారు వినాలనుకోవడం లేదు. ” అజాన్ పిలుచువారి అజాన్‌ను. పైగా మేమే మా పనులలో ఉన్నాము, అజాన్ ఇచ్చి మమ్ములను సందిగ్ధంలో పడేశారని ఆలోచిస్తుంటారు. “ ఒక విధముగా చెప్పదలచినచో వారి మనస్సులు బాధ పడుతాయి ” అజాన్ వినపడినచో వారి మనస్సులు బాధపడుతాయి. మరికొన్ని సందర్భాలలో కొందరు కొందరితో అందరికి కనిపించడం కోసమైన నమాజ్‌కు వెళ్ళాలి లేదా దుకాణాలను మూసివేయాలి అని అంటూ ఉంటారు. “ ఇలాంటి వారు చాలా దయనీయులు. కొందరు ఇక్కడ కూడ మనకు కనిపిస్తుంటారు. వారి దుకాణాలను చూసినచో మస్జిద్ క్రిందనే ఉంటాయి. కాని ఎన్నడు మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ చేయడం కనిపించదు.” మస్జిద్‌లో “కావున నేను తెల్పునదేమనగా అల్లాహ్ తాలా ఏ విధముగానైతే ఫలములు మరియు ఇతర వస్తువులతో రకరకాల మాధుర్యాన్ని రుచింపజేసాడో అదే విధముగా నమాజ్ మరియు ప్రార్థనల మాధుర్యాన్ని కూడ ఒక రుచింపజేయాలని ఎంతో వినయంగా, విధేయతతో ఉత్సాహంతో అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. ”

అల్లాహ్ తాలాతోనే ఈ విధమైన దుఆను తప్పకుండా చేయాలి. అప్పుడే ఒక అనుభూతి కల్గుతుంది. అల్లాహ్ తాలా నమాజ్‌యొక్క అనుభూతిని రుచింప జేస్తాడు. ...ఒకసారి ఆ అనుభూతిని మానవుడు ఆస్వాధించినచో ఆ అనుభూతి కూడ తెలుస్తుంది. ఫలితముగా దానిని పొందుటకే అధిక శ్రద్ధను కనబర్చుతాడు. ...“చూడండి! ఒకవేళ ఒక వ్యక్తి ఒక అందమైన రూపాన్ని చూసినచో అది అతనికి చాలా రోజుల వరకు గుర్తుండిపోతుంది. అదే విధముగా ఒకవేళ ఎవరైన అందహీనమైన రూపాన్ని, అయిష్టతను కల్గించు రూపాన్ని చూసినచో అప్పుడు కూడ అట్టి రూపాలు అతని కన్నులు ముందు ఒక వ్యక్తిత్వంగా కదలాడుతూనే ఉంటాయి. ఒకవేళ అట్టి వ్యక్తితో ఎలాంటి పరిచయం లేనిచో ఆయా రూపురేఖలు గుర్తుండవు. ఈ విధముగానే నమాజ్ సల్పని వారికి నమాజ్ ఒక భారముగా అనిపిస్తుంది. ఉదయం వేళ మేల్కొని చలిలో వజూ చేసికొని కలల నిద్రను చెడగొట్టుకొని ఎన్నో రకాల మధురానుభూతులను వదలుకొని నమాజ్ చదవ వలసి ఉంటుంది. వాస్తవమేమనగా అతనిలో అయిష్టత ఉన్నది అందుకే అతడు నమాజ్‌లో ఉన్నటు వంటి మాధుర్యాన్ని, అనుభూతిని అర్థం చేసుకోలేక పోతున్నాడు. ” చెప్పుకోవడానికి అతడు ముసల్మానుడు విశ్వాసుడు. కాని నిజానికి మనస్సులో అయిష్టత ఉన్నది. ఆ విషయాన్ని అతడు గ్రహించలేక పోతున్నాడు. అందుకే అతనికి నమాజ్‌లో కన్న విశ్రాంతి తీసుకోవడంలోనే ఎక్కువ అనుభూతి కల్గుతుంది. నిద్రపోవడం, పడుకోవడంలోనే అతనికి ఎక్కువ మక్కువ ఉన్నది. తెలిపారు: “ అతనికి ఆ విషయమే తెలియదు. అలాంటప్పుడు మరి అతనికి నమాజ్‌లో మాధుర్యం ఎలా కల్గుతుంది. ఒక త్రాగుబోతుకు, మత్తు తీసుకొను వ్యక్తికి రుచించనిచో, మత్తు ఎక్కనిచో పదే పదే త్రాగడం, మత్తును తీసుకోవడంను మనం చూస్తూనే ఉన్నాము. చివరికి అతనికి ఒక రకమైన మత్తు ఎక్కుతుంది. వివేకవంతులు, మేధావులు అలాంటి వారి నుండి కూడ గుణపాఠంను నేర్చుకోవచ్చును. ఆ గుణపాఠం ఏమిటనగా,” ఏ విధముగా లాభాన్ని పొందుతారు. ఒక త్రాగుబోతు నుండి ఒక మత్తు పీల్చుకొను వ్యక్తి నుండి ఎలాంటి పాఠాన్ని నేర్చుకుంటారు?. ఒకవేళ వారు స్వచ్ఛమైన విశ్వాసులైనచో వారి నుండి కూడ పాఠాన్ని నేర్చుకుంటారు. అదేమనగా “పదే పదే నమాజ్ సల్పుతుంటారు.”

నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పుతూ ఉండాలి. “ పదే పదే సల్పుతుండాలి. ఎంతగా అనగా చివరికి అతనికి నమాజ్ యొక్క మాధుర్యం లభించేంతగా. త్రాగుబోతుల మెదడుకు ఏ విధముగానైతే కిక్కు ఎక్కుతుందో, ఆ కిక్కును పొందడమే అతని లక్ష్యము కూడ. ఆ విధముగానే మేథస్సుయొక్క శక్తులన్నింటిని నమాజ్‌లోని మాధుర్యంను పొందడం కోసం ప్రయత్నించాలి. ” దుఆలు కూడ చేయాలి. మరియు ప్రయత్నించాలి. “ ఆపై స్వచ్ఛతతో, ఒక ఉత్సాహంతో ఒక మధ్యపాన ప్రియుడి ఆవేధన, బాధను పోలినట్లుగానైన దుఆ కోసం తపించిపోవాలి. ” మనస్సులో దుఆ పుట్టాలి. నేను ముందుగా తెల్పినట్లుగా ఓ అల్లాహ్! నాకు మాధుర్యంను అనుగ్రహించుము అని అల్లాహ్ తాలా తో దుఆ చేయాలి. “తద్వారా మాధుర్యం లభించును.” మరల వారు ఇలా తెలిపారు: “నేను తెల్పుచున్నాను. నిజాన్ని తెల్పుచున్నాను. నిశ్చయముగా ఆ మాధుర్యం తప్పకుండా లభిస్తుంది. ” ఒకవేళ అంత బాధతో దుఆలు చేసినచో ఆ మాధుర్యం కూడ లభిస్తుంది. “ మరల నమాజ్ చదువునట్టి సమయంలో నమాజ్ వలన కల్గునట్టి ప్రయోజనాలను మరియు ఉపకారాములను కూడ దృష్టియందుంచుకోవాలి. ” తెలిపారు. “ ఇన్నల్ హసనాతి యుజ్‌హిబ్‌న స్సయ్యిఆతి (హూద్:115) ” అల్లాహ్ తాలా ఇన్నల్ హసనాతి యుజ్‌హిబ్‌నల్ సయ్యిఆతి అని తెల్పినాడు. అనగా “ పుణ్యకార్యములు పాపములను తుడిచివేయును. కావున ఈ ఉపకారములను మరియు మాధుర్యంలను మనస్సులో కేంద్రీకరించుకొని దుఆ చేసినచో సత్యవంతులు మరియు ఉపకారుల నమాజ్ భాగ్యము చేకూరుతుంది. ఇక్కడి తెల్పినట్టి ఇన్నల్ హసనాతి యుజ్‌హిబ్‌న

స్సయ్యిఆతి అనగా పుణ్య కార్యములు పాపములను తుడిచి వేయును లేదా మరొక చోట ఇలా తెల్పబడింది. అనగా నమాజ్ చెడులు, మనోవాంచల నుండి కాపాడుతుంది. మనం చూస్తూనే ఉన్నాము. కొందరు నమాజ్‌లు చదువుచున్నా కూడ చెడు పనులు చేస్తుంటారు. అందుకు సమాధానం ఏమిటనగా వారు నమాజ్‌లు చేస్తుంటారు కాని వారు సంకల్పం, స్ఫూర్తితో సల్పడం లేదు. " ఒకవేళ ఎలాంటి మార్పు చోటు చేసుకోవడం లేనిచో దాని అర్థమేమనగా, వారు నమాజ్‌లు సల్పుచున్నారు, కాని నమాజ్ యొక్క స్ఫూర్తితో గాని, లక్ష్యంతో గాని వారు చదవడం లేదు. " వారు కేవలం ఆచారం మరియు అలవాటు కోసం చదువుచున్నట్లు చేస్తున్నారు. వారి ఆత్మ చనిపోయింది. అందుకే అల్లాహ్ తాలా వాటి పేరును హసనాత్ అని నామకరణం చేయలేదు. " అలాంటి నమాజ్‌లు హసనాత్‌గా పేర్కొనబడవు. " ఇక్కడ హసనాత్ అనే పదంను ఉచ్చరించడం జరిగింది కాని స్వలాత్ అనే పదం కాదు. రెండింటి అర్థాలు ఒకటే. అందుకు కారణమేమనగా ఈ పదం ద్వారా నమాజ్ యొక్క విశిష్టతను, సౌందర్యాని గూర్చి సూచించడం జరిగింది. అనగా నిజాయితి గల ఆత్మను కల్గినవారి చెడులను ఆయా నమాజ్‌లు దూరం చేస్తాయి. పైగా అనుగ్రహపు ప్రభావాలు కూడ అందులో ఉన్నాయి.

అట్టి నమాజ్ నిశ్చయముగా చెడులను దూరం చేస్తుంది. నమాజ్ కూర్చొవడం లేవడంల పేరు కాదు. " లేవడం, కూర్చొవడం వంటి వాటి పేరు నమాజ్ కాదు. " నమాజ్ యొక్క సారాంశం, స్ఫూర్తి దుఆయే. ఆ దుఆ ఒక అనుభూతిని, మాధుర్యంను తనలో కల్గిఉంటుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 162-164, ఎడిషన్ 1984)

మొత్తానికి ఈ అనుభూతిని, మాధుర్యాన్ని పొందడం కోసం మరియు ఆ జబ్బుకు చికిత్స చేయించుకోవడం కోసం దుఆ తప్పకుండా చేయాలి. కేవలం తమ ప్రాపంచిక అవసరాలను పూర్తి చేసుకోవడం కోసమే దుఆలు చేయకుండా ఇందుకోసం కూడ దుఆలు చేయాలి. ఏ విధముగానైతే ఆనారోగ్యం నుండి ఆరోగ్యం పొందడం కోసం మానవుడు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాడో, చికిత్సకూడ చేయించుకుంటాడో , దుఆ కూడ చేస్తాడో అదే విధముగా ఇందుకోసం కూడ ప్రయత్నించాలి.

మరల వారు (అ) ఉపదేశిస్తూ ఇలా తెలిపారు. ఏ విధముగానైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివేవారో అదే విధముగా చదవడానికి ప్రయత్నించాలి. ఆః తమ అవసరాల కోసం, తమ లక్ష్యాల కోసం నిర్ణయిత దుఆలతో పాటు తమ మాతృభాషలో కూడ నిస్సంకోచంగా అల్లాహ్ తాలాతో దుఆలు చేయవలెను. ఇందులో ఎలాంటి అభ్యంతరం లేదు. దీని వలన నమజ్ ఏమాత్రం వృధా కాదు. నేటి కాలపు ప్రజలు నమాజ్‌ను మార్చివేశారు. నమాజ్ చేయడం ప్రక్కకు పెట్టినచో వారు కేవలం లేవడం కూర్చొవడం వంటివే చేస్తున్నారు. కోడి ముక్కును నేలకు పొడిపినట్లుగా నమాజ్‌ను చాలా తొందరగా చదువుతారు. ఆ తరువాత దుఆ కోసం కూర్చుంటారు. మన ప్రాంతంలో ప్రత్యేకించి ఆసియా లోని భారత, పాకిస్తాన్‌లో ఈ పద్ధతియే కొనసాగుతుంది. త్వరత్వరగా నమాజ్‌ను చదువుతారు. ఆ తరువాత దుఆ కోసం వేరుగా కూర్చొని ఉంటారు. తెలిపారు. నమాజ్ యొక్క ఉద్దేశం, సారంశాం దుఆయే. నమాజ్‌ను చదివిన తరువాత దుఆ చేయడం ద్వారా దాని ముఖ్య ఉద్దేశాలు ఎక్కడి నుండి లభిస్తాయి. ఒక వ్యక్తి రాజదర్బారుకు వచ్చినప్పుడు అతనికి తన అవసరాలను గూర్చి అడిగే అవకాశం ఉంటుంది. కాని అతడు ఆ సమయంలో ఏమి అడుగకుండా తరువాత దర్బార్ నుండి బయటికి వచ్చి తన విన్నపాన్ని వినిపించినచో దాని వలన ఏమైన ప్రయోజనం లభిస్తుందా?. ఇలాంటి పరిస్థితి కూడ అట్టి నమాజ్ అనగా నమాజ్‌లో ఎలాంటి భక్తి శ్రద్ధలతో దుఆలు చేయకుండా సల్పేవారిది. మీరు ఏ దుఆలైతే చేయాలనుకున్నారో వాటిని మీరు నమాజ్‌లోనే చేయండి. ఆ క్రమంలో దుఆకు ఉన్నటువంటి పూర్తి గౌరవాన్ని దృష్టియందుంచుకోండి.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 258, ఎడిషన్ 1984)

నమాజ్ చదువే విధానమును మనకు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా నేర్పించారు? అని చూసినచో ఒక కథనములో ఈ విధముగా గలదు. ఒక వ్యక్తి వచ్చి నమాజ్ చదివినాడు. ఆ తరువాత అతడు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి సలాంలు తెల్పినాడు. అందుకు హుజూర్ (స) వెళ్ళుము ముందుగా మరోసారి నమాజ్ చదువుము అని అన్నారు. హుజూర్ (స) వారిని చూస్తున్నారు. మస్జిద్‌లోనే కూర్చొని ఉన్నారు. సమావేశం జరుగుతుంది. అలా మూడు సార్లు అతనితో నమాజ్‌ను చదివించారు. చివరికి అతడు ఇలా అడిగాడు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఇంతకు మించిన విధముగా నేను నమాజ్‌ను చదవలేను. కావున మీరే నాకు నమాజ్‌ను చదవాలో నాకు ఆ విధానమును నేర్పించండి. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు: ఎప్పుడైతే మీరు నమాజ్‌కోసం నిలబడుతారో ముందుగా తక్బీర్‌లు పలకండి. ఆ తరువాత నీకు వచ్చినంతగా ఖుర్‌ఆన్‌ను చదవండి. ఫాతిహా అధ్యాయంతో పాటు ఖుర్‌ఆన్‌ను చదవండి. ఆ తరువాత పూర్తి నిబద్ధతతో రుకూ చేయండి. అంతేగానికి కొద్దిగా వంగిన తరువాత నిలబడడం కాదు. ఆ తరువాత పూర్తి నిబద్ధతతో రుకూ చేయండి. ఆ తరువాత చక్కగా నిలబడండి. ఆ తరువాత పూర్తి నిబద్ధతతో సజ్దా చేయండి. ఆ తరువాత సజ్దా నుండి లేచి మంచిగా కూర్చొండి. కొందరు కేవలం సజ్దా కోసం మధ్యలో రెండు సజ్దాల మధ్యలో నిలబడుతారు. ఆ తరువాత వెంటనే మరల సజ్దాలోకి వెళ్ళిపోతారు. తెలిపారు. పూర్తి స్థాయిలో కూర్చొవాలి. ఆ తరువాతయే రెండవ సజ్దా చేయాలి. ఈ విధముగా నమాజ్‌ను నెమ్మది నెమ్మదిగా చక్కగా చదవాలి.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ అమరన్నబియ్యు (స)... హదీస్ 793)

నమాజ్‌ను అంత శ్రద్ధగా ఎలా చదవగలరు? అని కొందరు ప్రశ్నిస్తుంటారు. అందుకు సమాధానం ఏమనగా, శ్రద్ధతో నమాజ్ చదువు విధానం ఏమిటనగా, నెమ్మది నెమ్మదిగా నమాజ్ యొక్క ప్రతి అంశాన్ని దానికి పూర్తి సమయాన్ని కేటాయిస్తూ చదవాలి.

ఆ తరువాత నమాజ్ యొక్క వాస్తవికతనతు తెలుసుకోని, దానిని చదవడానికి ప్రయత్నించడంతో పాటు ఖుర్‌ఆన్‌కరీంను కూడచదవడం, దానిని అర్థం చేసుకోవడం, దాని వైపు కూడ శ్రద్ధ చూపడం వంటివి ఒక విశ్వాసి పనియే. సాధారణముగా రమజాన్ మాసంలో అందరి శ్రద్ధ ఖుర్‌ఆన్ వైపు ఉంటుంది. కావున తఫ్సీర్‌ను కూడ చదవడానకి ప్రయత్నించాలి. రమజాన్‌ను తరువాత రమజాన్‌తో జోడించడానికి ఇది కూడ ఒక మార్గమే. పవిత్ర ఖుర్‌ఆన్‌పై ప్రత్యేక శ్రద్ధను చూపించాలి.

ఖుర్‌ఆన్ కరీంను చదవడాన్ని గూర్చిహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: " ఒకవేళ మన వద్ద ఖుర్‌ఆన్ లేకుండా కేవలం ఈ హదీష్‌ల సంఘటితాలే విశ్వాసానికి, నమ్మకానికి ప్రతీకలుగా ఉన్నచో మనం ఇతర జాతుల వారికి ముఖాన్నే చూపించలేక పోయేవారము. నేను ఖుర్‌ఆన్ అనే పదాన్ని చాలా పరిశీలించాను. అప్పుడు నాపై ఈ వాస్తవాన్ని తెరువడం జరిగింది. ఈ శుభప్రదమైన పదంలో ఒక గొప్పభవిష్యవాణి గలదు. ఆ భవిష్యవాణి ఏమిటనగా ఖుర్‌ఆన్ అనగా చదవడానికి యోగ్యమైన గ్రంథము ఇదొక్కటే. ఒకానొక కాలంలో ఈ గ్రంథంతో పాటు ఇతర గ్రంథాలను జోడించిన కూడ వాటి అన్నిటి కంటే ఎక్కువగా ఈ గ్రంథమే చదవబడుతుంది. ఆ కాలంలో ఇస్లాం గౌరవాన్ని కాపాడడం కోసం, అబద్దాలను ఖండించడం కోసం ఈ గ్రంథాన్నే అధికముగా చదవడం జరుగుతుంది. ఇతర గ్రంథాలన్నియు ఖచ్చితముగా వదిలి వేయబడుతాయి. ఫుర్ఖాన్ యొక్క అర్థం కూడ ఇదే. అనగా ఈ ఒక్క గ్రంథమే సత్యం మరియు అసత్యంలో ఉన్నటు వంటి వ్యత్యాసాన్ని చూపిస్తుంది. ఏ హదీస్ గ్రంథము గాని లేదా ఇతర మరే ధార్మిక గ్రంథము గాని అంతటి ప్రామాణికాన్ని కల్గియుండవు. అందుకే నేడు అన్ని గ్రంథాలను వీడి రాత్రింభవళ్ళు ఈ దైవ గ్రంథాన్నియే చదువుము. ఖుర్‌ఆన్ పట్ల శ్రద్ధ చూపకుండా ఇతర గ్రంథాలను రాత్రింభవళ్ళు చదివే వాడు చాలా అవిశ్వాసుడు.

మన జమాఅత్ వారు చేయవలసినదేమనగా, ఖుర్‌ఆన్ కరీం యొక్క పారాయణం, ఖుర్‌ఆన్ బోధనల పట్ల శ్రద్ధ చూపడంలోనే మనస్సును, ప్రాణాలను అర్పించాలి. హదీస్‌ల వెనుక పడడంను వదిలి వేయాలి. హదీస్‌లకు ఇచ్చినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యతను ఖుర్‌ఆన్‌కు ఇవ్వని వారిది చాలా చింతించవలసిన స్థానం.

నేడు ఖుర్‌ఆన్ కరీం అనే ఆయుధాన్ని చేతిలో కి తీసుకున్నప్పుడే మీకు విజయం చేకూరుతుంది. ఆ తేజస్సు ముందు ఎలాంటి అంధాకారం నిలబడదు.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 122, ఎడిషన్ 1984)

మరల సత్కార్యములను స్థిరత్వంతో కొనసాగించుటకు వారు (అ) ఈ విధమైన మార్గదర్శకాలనిచ్చారు. అనగా ధర్మానికి అన్ని వేళల ప్రపంచంపై ప్రాధాన్యతను ఇవ్వుము. దీనిని గూర్చి వివరించుతూ వారు (అ) ఇలా తెలిపారు: చూడండి! రెండు రకాల మనుషులు ఉంటారు. మొదటి రకం వారు వీరు ఇస్లాంను స్వీకరించి ప్రాపంచిక వ్యాపారంలో, కార్యక్రమాలలో మునిగిపోయారు. ఇలాంటి వారి తలలపై షైతాన్ కూర్చుంటుంది. వ్యాపారాలే చేయవద్దని నేను చెప్పడం లేదు. అనుచరులు కూడ వ్యాపారాలు చేసేవారు. కాని వారు ధర్మానికి ప్రపంచంపై ప్రాధాన్యతనిచ్చేవారు. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను, మనస్సును రంజింపజేయునట్టి నమ్మకాన్ని పొందారు. ఈ కారణం చేతనే వారు ఏ మైదానంలో కూడ షైతాన్ దాడుల వలన తడబడలేదు. ఏ అంశం కూడ వారిని సత్యాన్ని బహిర్గతం చేయకుండా అడ్డుకోలేదు. దీని ద్వారా నా ఉద్దేశమేమనగా, ఎవరైతే ఈ ప్రాపంచిక పనులలోనే పూర్తిగా మునిగిపోతారే , బానిసలవుతారో ఒక విధముగా వారు ఈ

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



ప్రపంచాన్ని పూజించువారే అవుతారు. ఇలాంటి వారిపై షైతాన్ తన ఆధిక్యతను, అధికారాన్ని ప్రదర్శిస్తుంది.

రెండవ రకం వారు వీరు ధర్మ అభ్యున్నతికి చెందిన చింతనలో ఉంటారు. వీరే అల్లాహ్ యొక్క సైన్యం అని పిలువబడుతారు. వీరు షైతాన్ మరియు దాని సైన్యంపై విజయాన్ని సాధిస్తారు. ధనము వ్యాపారంతో వృద్ధి చెందుతుంది. అందుకే అల్లాహ్ తాలా కూడ ధర్మాన్ని పొందడం, అట్టి ధర్మం ప్రగతి చెందాలని ఆకాంక్షించడంను ఒక వ్యాపారంగా పేర్కొన్నాడు. (ధర్మాన్ని నేర్చుకోవడాన్ని కూడ అల్లాహ్ తాలా ఒక వ్యాపారంగా పేర్కొన్నాడు) అందుకే ఇలా తెలిపాడు: హల్ అదుల్లుకుం అలా తిజారతిన్ తున్‌జీకుం మిన్ అజాబిన్ అలీమ్ (స్సఫ్: 11) మిమ్ములను ఒక భయంకరమైన శిక్ష నుండి కాపాడునట్టి ఒక వ్యాపారంను గూర్చి మీకు చెప్పకూడదా?. తెలిపారు. అన్నికంటే ఉత్తమమైన వ్యాపారం ధార్మిక వ్యాపారం. ఇదే భయంకరమైన శిక్ష నుండి కాపాడుతుంది. కావున నేను కూడ అల్లాహ్ తాలా యొక్క ఈ పదాలతోనే మీకు తెల్పునదేమనగా హల్ అదుల్లుకుం అలా తిజారతిన్ తున్‌జీకుం మిన్ అజీబిన్ అలీమ్ వారు (అ) ఇలా తెలిపారు: ఎవరైతే ధార్మిక ప్రగతికి, వైభవానికి తక్కువ ప్రాధాన్యత నిస్తారో వారిపై షైతాన్ ఆధిక్యతను సాధింస్తుందనే భయం నాకు ఉన్నది. అందుకే ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించ కూడదు. అర్థం కాని ప్రతి విషయాన్ని అడిగితెలుసుకోవాలి. తద్వారా దైవజ్ఞానం అభివృద్ధి చెందుతుంది. అడిగి తెలుసుకోవడం తప్పుకాదు. అర్థం కానప్పుడు అడిగి తెలుసుకోవాలి. తప్పకుండా ప్రశ్నించాలి. వారు (అ) ఇలా తెలిపారు: ఆచరణాత్మకమైన ప్రగతి కోసం కూడ అడిగి తెలుసుకోవాలి.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 193-194, ఎడిషన్ 1984)

ఆచరణాత్మకమైన ప్రగతి తప్పనిసరి. అందుకే ధర్మానికి ప్రపంచంపై ప్రాధాన్యతనివ్వడం కోసం విశ్వస పటిష్టత ఎంత ముఖ్యమో అంతే విజ్ఞాన మరియు ఆచరణాత్మక ప్రగతి కూడ కావలెను. ఇందుకోసం కూడ ప్రయత్నించాలి.

మరల రమజాన్ మాసపు అనుగ్రహాన్ని కొనసాగింపజేసుకోవడం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఒక పద్ధతిని తెలిపారు. అదేమనగా మనం రమజాన్ మాసంలో పరస్పర సంబంధాలలో చూపించిన ఉన్నతమైన లక్షణాలను తరువాత కూడ కొనసాగించాలి. పరస్సరం ప్రేమానురాగాలను పెంచుకోవాలి. ఒకరు మరొకరి హక్కులను చెల్లించుకోవాలి. వారు అ ఇలా తెలిపారు: పరస్సరం నిజమైన సానుభూతిని చూపనంత వరకు మన జమాఅత్ సస్యశామలం కాజాలదు.

ఎవరికైతే పూర్తి శక్తి సామర్థ్యాలను ఇవ్వడం జరిగిందో వారు బలహీనులను ప్రేమించాలి. నాకు తెలిసిన విషయమేమనగా ఎవరైన ఏదైన చిన్నపాటి తప్పు చేసినచో అతనితో మిగలిన వారు సరిగా వ్యవహరించడం లేదు. ఇలాంటి పరిస్థితులలో వారి కోసం దుఆ చేయవలసింది. ప్రేమతో, సున్నితత్వంతో సుగుణాలను గూర్చి నచ్చజెప్పాలి. కాని ఈ విధానాన్ని అనుసరించడానికి బదులు ఎక్కువగా అసూయ పడుతున్నారు. ఒకవేళ క్షమించకున్నచో, సానుభూతి చూపకున్నచో అలా వారు చెడిపోతూ చెడిపోతూ వారి అంతిమమును నాశనం చేసుకున్న వారగుదురు. దేవునికి ఇది ఇష్టం లేదు. కొందరి మరి కొందరిపై సానుభూతిని చూపిస్తు వారి తప్పిదాలను కప్పిపుచ్చినప్పుడే జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. ఈ పరిస్థితి నెలకొన్నప్పుడే వారందరు ఒకే వ్యక్తిలా మారి ఒకరి మరొకరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. అప్పుడే తమ సొంత సోదరుడి కన్న ఎక్కువ అభిమానంను చూపించ గల్గుతారు.

సొంత అన్నదమ్ముల కన్న ఎక్కువ పరస్పర అనుబంధం ఉండాలి. ఇలాంటి సానుభూతి ఉండాలి. తెలిపారు: ఉదా॥ ఒక వ్యక్తి కుమారుడు ఉన్నాడు. అతడు ఏదో తప్పు చేశాడు. అప్పుడు అతనిని క్షమించివేయాలి. అతనికి వేరుగా నచ్చజెప్పాలి. సొంత అన్నదమ్ములైనచో సోదరుని లోపాలు బయటికి రాకుండా చూసుకుంటారు. అతడు ఫలాన దౌర్జన్యం చేశాడు, అతడు ఫలాన పాపం చేశాడు అని ఎక్కడ కూడ చెప్పుకుంటూ తిరుగరు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఒకరిని సోదరుడిని చేసినప్పుడు సోదరుని హక్కులు ఇలాగే ఉంటాయా?. ప్రాపంచిక సోదరులే తమ సోదరత్వంను వీడనప్పుడు మీరెందుకు వీడుచున్నారు. మరల ఇలా తెలిపారు: కొన్ని సార్లు మానవుడు జంతువులతో, కోతులతో, కుక్కలతో కూడ కొంత నేర్చుకుంటాడు. అంతర్గత కలహాలు శుభదాయకం కాదు. అల్లాహ్ తాలా అనుచరులకు కూడ ఈ విధమైన అనుగ్రహాన్ని, సోదరత్వాన్ని గుర్తుచేశాడు. ఒకవేళ వారు బంగారు కొండలనుకూడ ఖర్చు చేసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వారికి లభించిన సోదరత్వం వారికి ఎన్నడు లభించేది కాదు. ఆ విధానంపై అల్లాహ్ తాలా ఈ పరంపరను ప్రారంభించాడు. అటు వంటి సోదరత్వంనే ఇక్కడ కూడ కొనసాగించాడు. అల్లాహ్ తాలాపై నాకు చాలా నమ్మకం ఉన్నది. అతడు వాగ్దానం చేశాడు. జాఇలుల్లజీనత్తబ ఊక ఫౌఖల్లజీన కఫరూ ఇలా యౌమిల్ ఖియామతి (ఆలే ఇమ్రాన్: 56) నిశ్చయముగా అతడు ఒక జమాఅత్‌ను స్థాపించుతాడని నాకు తెలుసు. ఆ జమాఅత్ ప్రళయ దినము వరకు అవిశ్వాసులపై ఆధిపత్యంను వహించును. కాని ఇది పరీక్షా సమయం. బలహీన రోజులు. ప్రతి వ్యక్తికి సంస్కరించబడుటకు అవకాశంను ఇవ్వబడుతుంది. తమ పరిస్థితులను మార్చుకోండి. శ్రద్ధగా వినండి! ఒకరు మరొకరిని గూర్చి ఫిర్యాదులు చేసుకోవడం, ఎదుటి వారి మనస్సును నొప్పించడం, ఎదుటి వారిని దూషించడం, ఇతరుల మనోభావాలను దెబ్బతీయడం, బలహీనులను, నిస్సహాయులను చులకనగా చూడడం చాలా పెద్ద పాపం.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 348-349, ఎడిషన్ 1984)

తెలిపారు: "మన జమాఅత్‌కు మల్లయుద్ధులు, కండలు పట్టిన వీరుల అవసరం లేదు. " మల్లయుద్ధం చేయువారి అవసరం లేదు. " తమ అలవాట్లను మార్చుకొనుటకు ప్రయత్నించు సామర్థ్యం ఉన్నవారు మాత్రమే కావలెయును. ఇక్కడ పేర్కొను వాస్తవమేమనగా, గుట్టలను ఒక చోటు నుండి మరొక చోటుకు తరలించు కండల వీరులు కాదు మనకు కావలసింది. వారి అవసరం ఏమాత్రం లేదు. తమ చెడు అలవాట్లను మంచి అలవాట్లుగా మార్చుకొని వాటిపై స్థిరముగా ఉండునట్టి వీరులు కావలెను. కావున మీ శక్తి సామార్ద్యాలన్నింటిని మీ అలవాట్లను అభిరుచులను మార్చుకొనుటకే ఖర్చు చేయండి. ఎందుకనగా ఇదే నిజమైన శక్తి సామర్థ్యం, వీరత్వం అనబడుతుంది."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 140, ఎడిషన్ 1984)


పరస్పరం ప్రేమానురాగాలతో కలసి మెలసి ఉండడం, ఒకరు మరొకరి హక్కులను చెల్లించడం, సాధారణముగా, వినయంగా జీవించడంను గూర్చి వారు (అ) ఇలా తెలిపారు: నిష్టాపరులకు ఉన్నటు వంటి నిబంధన ఏమిటనగా వారు తమ జీవితాన్ని సాధ్యమైనంత సాధారణముగా, నిడారంబరతతో జీవించాలి.

ఇది కూడ నిష్టాపరత యొక్క ఒక భాగం. దీని ద్వార మనం అనవసరముగా వస్తున్న కోపాన్ని అనుచుకోవచ్చును. గొప్ప గొప్ప దైవజ్ఞానులు మరియు సత్యవంతుల చివరి అస్త్రం తమ కోపాన్ని అనుచుకోవడమే. కోపం వలన గర్వం, అహం పుట్టుకోస్తాయి. కొన్ని సార్లు గర్వం మరియు అహం వలన కూడ కోపం పుట్టుకొస్తుంది. " అనగా గర్వం అహం వలన కోపం వస్తుంది. కొన్ని సార్లు కోపం వలన గర్వం మరియు అహంభావాలు కల్గుతుంటాయి. " ఎందుకనగా మానవుడు తనను తాను ఇతరుల కన్న గొప్పవాడినని భావించుకున్నప్పుడే కోపం వస్తుంది. కావున నా జమాఅత్‌కు చెందిన వారు పరస్పరం ఒకరినొకరు చిన్నవారు, పెద్దవారిగా భావించు కోకూడదని నేను ఆశిస్తున్నాను. లేదా ఒకరు మరొకరిపై గర్వాన్ని చూపించుకోకూడదు. లేదా చులకనగా చూడకూడదు. ఎదరు గొప్పవారు, ఎవరు అదములు అనే విషయం అల్లాహ్ ఎరుగును. ఇది కూడ ఒక రకమైన హేళన. ఎవరిలోన ఈ హేళన ఉంటుందో , ఈ హేళన అనే బీజం ఎక్కడ పెరిగి పెద్దదై అతని నాశనానికి కారణమ వుతుందో అని భయమేస్తుంది. కొందరు వ్యక్తులు గొప్పవారిని కలిసినప్పుడు చాలా మర్యాధ పూర్వకముగా కలుస్తుంటారు. కాని పేదవారి ఆవేదనను పేద మనస్సుతో వినేవారు, వారికి మనోధైర్యానిచ్చేవారు, వారి మాటకు విలువనిచ్చువారు, వారి బాధ కల్గించునట్టి ఏ పదాన్ని నోటి నుండి వెలువడకుండా జాగ్రత వహించువారు నిజమైన గొప్పవారు." ప్రత్యేకించి సంపన్నులు మరియు పదవి దారులు ఈ విషయాన్ని చాలా బాగా గుర్తుంచుకోవాలి. వారు మాట్లాడునట్టి ప్రతి వ్యక్తితో ప్రేమానురాగాలతో, ఆప్యాయలతో మాట్లాడవలెను. "అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు " వలా తనాబజూ బిల్ అల్‌ఖాబి బిఇసల్ ఇస్‌ముల్ ఫుసూఖూ బఅదల్ ఈమాని వమన్ ల్లం యతుబ్ ఫ ఉలాయిక హుము జ్జాలిమూన్ (అల్ హుజ్‌రాత్:12) మీరు ఒకరు మరొకరి నామమును చెరిచి పిలువకుము. ఈ చర్చ అత్యంత హేయనీయమైనది. ఏ వ్యక్తి అయినా ఎవరినైన హేళన చేసినచో అతడు హేళనకు గురికాకుండా మృతి చెందడు. కావున తమ సోదరులను చులకన చేయకండి. ఒకే చెలిమ నుండి మీరందరు మంచినీరు త్రాగవలసి ఉన్నప్పుడు ఎవరి అదృష్టంలో ఎక్కువ నీరు వ్రాసి ఉన్నదో ఎవరికి తెలుసు. గౌరవనీయులు, గొప్పవారు అనేది ప్రాపంచిక నిబంధనల మేరకు పిలువబడరు. దేవుని దృష్టిలో నిష్టాపరులే గొప్పవారు. ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్‌ఖాకుం ఇన్నల్లాహా అలీముమ్ ఖబీర్ (అల్ హుజ్‌రాత్:14)

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 36, ఎడిషన్ 1984)

కావున రమజాన్ మాసంలో ఏర్పర్చుకున్న నిష్టాపరతను స్థిరపర్చుకోవడం కోసం పరస్పర సంబంధాలను గొప్పవిగా మార్చుకోవాలి. ఒకరు మరొకరి వ్యవహారంలో కూడ ఉన్నతముగా, ఆదర్శప్రాయమైన నడవడికను నడిచి చూపాలి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: " నేను గతంలో కూడ చాలా సార్లు మీకు తెలిపాను. మీరు పరస్సరం ఐక్యమత్యముగా, కలసి మెలసి ఉండండి. మీరు






ఒకే వ్యక్తి వలే ఐక్యమత్యంతో ఉండమని లేనిచో మీ ప్రభావం పోతుందని అల్లాహ్ తాలా కూడ ముసల్మానులకు ఈ బోధననే నేర్పించాడు. ఐక్యతను స్థాపించడం కోసమే నమాజ్‌లో ఒకరి ప్రక్కన మరొకరు నిలబడాలని అల్లాహ్ తాలా ఆదేశించాడు. తద్వారా విద్యుత్ శక్తి ప్రవహించునట్లుగా మీలో కూడ ఒక మంచి తనం మరొకరికి చేరును. ఒకవేళ విభేదాలు ఉన్నచో, ఐక్యత లేనిచో మీరు దురదృష్టవంతులవుతారు. ”

నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని ఇరువురి మధ్యలో దూరం ఉన్నచో అది కేవలం తప్పని పరస్థితుల వలనే. కావున ఇలా దూరంగా ఉండడం కూడ శాశ్వతమని పిల్లలు గాని, పెద్దలు గాని భావించకూడదు. పరిస్థితులు నెమ్మది నెమ్మదిగా చక్కబడుతున్నాయి. ఫలితముగా ఈ దూరాలు కూడ మాయమై పోతుంటాయి. ఇన్షా అల్లాహ్ మళ్ళి సాధారణ పరిస్థితులు వస్తాయి. కావలసింది ఏమిటనగా మస్జిద్‌లోని వరుసలలో నిలిచినప్పుడు ఒకరు మరొకరితో కలిసి నిలబడ వలెను. ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఆః అవసరాన్ని దృష్టియందుంచు కొని ఒక తాత్కాలిక ఏర్పాటు చేయడమైనది. అందుకే మధ్యలో దూరం ఏర్పడుతుంది. తద్వార కనీసం సామూహికము నమాజ్ కొనసాగుతుంది. ఇప్పుడు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అతి త్వరలోనే పరిస్థితులు చాలా తొందరగా సాధారణ స్థితికి వస్తాయి ఇన్షా అల్లాహ్.

ఏది ఏమైనప్పటికి మరల వారు ఇలా తెలిపారు: “ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. పరస్పరం ప్రేమానురాగాలను కల్గియుండండి. ఒకరు మరొకరి కోసం రహస్యముగా దుఆలు చేసుకోండి. ” చాలా ముఖ్యమైన విషయం. ఒకరు మరొకరి కోసం రహస్యముగా దుఆలు చేయవలెను. మిమ్ములను ఎవరైన దుఆ చేయమని అడిగినా అడుగక పోయినా మీకు ఆయా వ్యక్తులు తెలిసినా, తెలియకపోయినా దుఆలు చేయండి.

సాధారణముగా చూసినచో జమాఅత్ సభ్యులు ఒకరు మరొకరి కోసం గాని లేదా ఒకే జమాఅత్‌తో అనుసంధానం అయినందున జమాఅత్ కొరకు దుఆలు చేస్తుంటారు. ఇది కూడ చాలా పెద్ద సత్కార్యము. మరల ఇలా తెలిపారు: “ఒకవేళ ఒక వ్యక్తి గోప్యముగా మరొక వ్యక్తి కోసం దుఆలు చేసినచో దేవదూతలు కూడ నీ పక్షంలో కూడ అలాగే జరుగును అని దుఆలు సమాధానం ఇస్తారు. ఎంత గొప్ప విషయం ఇది. ఒకవేళ మానవుని దుఆలు స్వీకరించబడకున్నా కూడ దేవదూతల దుఆలు అయినా స్వీకరించబడుతాయి. నేను మరల ఉపదేశిస్తున్నాఉ. పరస్పరం విభేదించుకోకండి అని తెల్పుచున్నాను. ” తెలిపారు. “ నేను రెండే అంశాలను తీసుకొని వచ్చాను. ఒకటి దేవుని దైవత్వాన్ని స్వీకరింపజేయడం, రెండవది పరస్పరం ప్రేమానురాగాలతో , సానుభూతితో నడుచుకోవడం.

అన్యులకు కూడ మహిమగా కనిపించే ఆదర్శమును చూపించుము. ఇందుకు నిదర్శనముగానే అనుచరుల జీవితం కొనసాగింది. కున్‌తుం అఅదాఅన్ ఫఅల్లఫా బైయిన ఖులూబికుం (ఆలే ఇమ్రాన్:104)” మీరు ఒకరు మరొకరి శత్రువులుగా ఉండేవారు. అతడే మీ హృదయాలను ఒకదానితో మరొకటిని ముడివేశాడు. “ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా స్నేహభావం ఒక గొప్ప వరం. మరల గుర్తుంచుకొనుము మీలో ప్రతి ఒక్కరు దేనినైతే మీ కోసం ఇష్టపడుతారో అదే విధముగా మీ సోదరుని కోసం ఇష్టపడనంత వరకు మీరు నా జమాఅత్‌లో పరిగణించబడరు. అతడు కష్టాలలో, సమస్యలలో ఉన్నాడు. అతని అంతిమం సరిగా ఉండదు.”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 48)

మరల దేవుని పట్ల అభిమానాన్ని పెంచుకోవడంను గూర్చి శ్రద్ధను కల్పించుతూ ఇలా తెలిపారు: “ దేవున్ని ప్రేమించడం అనగా ఏమిటి?. అనగా మీ తల్లిదండ్రులను, భార్య పిల్లలను, మీ మనస్సాక్షిని అన్నింటిపై అల్లాహ్ తాలా ప్రీతికి ప్రాధాన్యత నివ్వుము. ఈ క్రమంలోనే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా గలదు. ఫజ్‌కురుల్లాహ్ కజిక్‌రుకుం ఆబాఉకుం అవ్ అషద్ద జిక్‌రన్ (బఖ్రాహ్: 201) అనగా అల్లాహ్ తాలాను ఎంతగా గుర్తుంచుకోవలెననగా, మీరు మీ తల్లిదండ్రులను గుర్తుచేసుకోవడానికి కన్న ఎక్కువ రెట్లు గుర్తుచేసుకొనుము. ఇంకా ఎక్కువ గౌరవంతో గుర్తుచేసుకొనుము. ..” తెలిపారు. “... నిజమైన దైవత్వంను స్థిరపర్చుడం కోసం దేవున్ని ప్రేమించుటలో పూర్తి భాగంగా ప్రేమించుము. ఎప్పటి వరకైతే ఆచరణాత్మకముగా నిరూపించబడదో అప్పటి వరకు ఈ ప్రేమ నిరూపణ కాదు. ” ఆ ప్రేమను ఆచరణాత్మకముగా కూడ చూపాలి. వ్యక్తపర్చాలి. “ కేవలం మాటలతో పలికినంత మాత్రమున నిరూపించబడదు. ఒకవేళ ఎవరైన పటిక బెల్లంను ఉచ్చరించినచో వారి నోరు ఎన్నడు కూడ తిపికాలేదు కాదా!. ” వారి నోరు తిపిగా మారదు కదా!. ఒకవేళ కేవలం పంచదార పేరు ఉచ్చరించినా, చెక్కర పేరును ఉచ్చరించిన వారి నోరు తీపిగా కాదు. “ లేదా ఒకవేళ నోటితో ఒకరిని గూర్చి మిత్రుడని పలికి, కష్టసమయంలో అతనికి తోడుగా నిలువకుండా, అతనికి సహాయం చేయకుండా అతనికి కనిపించకుండా తిరుగుచున్నచో అట్టి మిత్రుడు నిజమైన మిత్రుడు కాలేడు. ఈ విధముగానే ఒక వ్యక్తి దేవుని దైవత్వాన్ని గూర్చి నోటి ద్వారా అంగీకరించి, కేవలం నోటి పలుకులతోనే దైవత్వాన్ని నిరూపించాలని చూసినచో అది ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. ఈ ప్రేమ కేవలం నోటి అంగీకారంతోగాకుండా ఆచరణాత్మకముగా నిరూపించాలని కోరుకుంటుంది. అంతమాత్రమున నోటి అంగీకారానికి ఎలాంటి ప్రాధాన్యత లేదని అర్థం కాదు. నా ఉద్దేశమేమనగా, నోటితో అంగీకరించడంతో పాటు ఆచరణాత్మకముగా కూడ నిరూపించాలి. అందుకే మీరు మీ జీవితాలను దేవుని మార్గంలో అంకితం చేయండి. దీనినే ఇస్లాం అంటారు. ఈ ఉద్దేశం కొరకే నేను అవతరింపబడ్డాను. కావున నేడు అల్లాహ్ తాలా ఆ ఉద్దేశంతోనే ప్రవహింపజేయుచున్న ఈ చెలిమ వద్దకు రాని వ్యక్తి ఖచ్చితముగా దురదృష్టవంతుడే. ఒకవేళ కొంత పొందాలనుకున్నచో , ఆ ఉద్దేశాన్ని సాధించాలను కున్నచో సత్యవంతులు చేయవలసినదేమనగా వారు ఈ చెలిమ వైపు పరుగెత్తుక రావాలి. ముందుకు అడుగులు వేయాలి. ఈ చెలిమ ప్రవహిస్తున్న చోట ఒక అంచుకు తన నోటిని పెట్టాలి. ఎప్పటి వరకైతే దేవుని ముందు పౌరుషం అనే చొక్కాను విడిచి దేవున్ని ఆస్థానంలో మోకరిల్లనంత వరకు ఇది సాధ్యం కాదు. ప్రపంచ గౌరవం పోయినా కూడ , కష్టాలు గుట్టలు గుట్టలుగా మీద పడినా దేవున్ని వదిలి వేయము అని వాగ్దానం చేయాలి. ఆపై దైవ మార్గంలో అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండాలి. ఇబ్రాహీం అలైహిస్సలాం గారు తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడడం వారి గొప్ప స్వచ్ఛతకు నిదర్శనం. అనేక మంది ఇబ్రాహీంలను తయారు చేయడమే ఇస్లాం యొక్క ఆకాంక్ష. ”

అల్లాహ్ తాలా మరియు ఖుర్ఆన్ షరీఫ్ ఇబ్రాహీం గారి ఈ విశిష్టతలనే అనగా వారు విధేయులని కొనియాడారు. “ కావున మీలో ప్రతి ఒక్కరు ఇబ్రాహీం కావడం కోసం ప్రయత్నించండి. నేను మీకు వాస్తవాన్ని తెల్పుచున్నాను. దైవజనులను అనుసరించు వాడిగా కాకుండా స్వయముగా దైవజనుడిగా మారుము. పీర్‌లను అనుసరించు వాడిగా కాకుండా స్వయముగా పీరుగా మారుము. మీరు ఆయా మార్గాల నుండి రండి. ” పీర్‌గా మారిన తరువాత వారి వలే గర్వంను అహంను ప్రదర్శించ కుండా విధేయతను, వినమ్రతలను అలవర్చుకోవాలి. ఇదే దాని అర్థం. అంతేగాని నేటి కాలపు పీర్ల వలే ప్రాపంచిక ప్రయోజనాలు దృష్టియందు ఉండకూడదు. తెలిపారు:“ నిశ్చయముగా అవి ఇరుక మార్గాలు. ” మీరు ఆయా మార్గాల నుండి రండి “ కాని ఆయా మార్గాల నుండి వచ్చినచో మనశ్శాంతి, ప్రశాంతత లభిస్తాయి. కాని ఆయా ద్వారాల గుండా తెలికగా ఉండి దాటవలసి ఉంటుంది. ఒకవేళ చాలా పెద్ద మూట నెత్తిపై ఉన్నచో కష్టమవుతుంది. ఒకవేళ ఆ ద్వారం గుండా వెళ్ళదలచినచో ప్రాపంచిక అనుబంధాలను, ప్రపంచంను ధర్మముపై ప్రాధాన్యత నిచ్చు మూటను విసిరివేయుము. మన జమాఅత్ దేవున్ని సంతోష పెట్టాలని చూస్తున్నది. కావున మీరుదానిని పారవేయండి. మీరు నిశ్చయముగా గుర్తుంచుకోండి. ఒకవేళ మీరు విధేయతను , స్వచ్ఛతను చూపనిచో మీరు అబద్ధీకులుగానే నిలుస్తారు. దేవుని దృష్టిలో సన్మార్గులుగా మారలేరు. ఇలాంటి స్థితిలో వారు అనగా విధేయతను వీడి తిరుగుబాటును అవలంభించువారు శత్రువుల కంటే ముందుగానే నాశనమైపోతారు. దేవుడు ఎన్నడు మోసపోడు. ఎవరు కూడ అతనిని మోసం చేయలేరు. అందుకే మీరు సత్యమును, స్వచ్ఛతతను, నిజాయితిని అవలంభించుకొనుము. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 188–190, ఎడిషన్ 1984)

వారు (అ) ఈ విషయాన్ని కూడ ఎంతో స్పష్టముగా తెలియజేశారు. అనగా సహనం మరియు దుఆలతో నిష్కల్మషమైన స్వచ్ఛత లభిస్తుంది.

కావున దానిని పొందుటకు ప్రయత్నించుము. అందుకోసం నిరంతరంగా అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లుతూ ఉండడం తప్పనిసరి. కావున మనకు రాబోవు ప్రతిరోజు కూడ విధేయతతో పాటు దేవునితో అనుబంధాన్ని పెంచునట్లుగా ప్రయత్నించునవి కావలెయును.

ఇది మన కార్యాచరణ. నమాజ్‌ల వైపు నిరంతరం శ్రద్ధ, వాటిని భక్తితో చదవడం. ఖుర్ఆన్‌కరీంను చదవడం, అర్థం చేసుకోవడం, అందులోని ఆదేశాలకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించడం. ఒకరు మరొకరి హక్కులను నెరవేర్చడం. దైవ ఏకత్వాన్ని స్థిరపర్చుడం, నిజానికి చూసినచో ఒక స్వచ్ఛమైన విశ్వాసి యొక్క ప్రతి పని దైవ ఏకత్వ స్థాపన కోసమై ఉంటుంది. ఉండాలి కూడ. ఇదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశం. ఈ విషయాన్ని కూడ వారు పదే పదే మనకు తెలిపారు. కావున ఈ విషయాన్ని అర్థం చేసుకోవలసి ఉన్నది. లేనిచో కేవలం నామ మాత్రముగానే బైఅత్ చేయడం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా అనేక సార్లు వారు (అ) స్వయముగా తెలిపారు. ఉదాహరణకు ఒక చోట ఇలా తెలిపారు: “ ఎవరైతే బైఅత్

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)*

| **అహ్‌దీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 27 MAR 2025, Issue No -13.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మరియు విశ్వాసపు వాగ్దానం చేస్తారో వారు తమను తాము నేను పొట్టునా లేక గింజా అని పరీక్షించి చూసుకోవాలి. ఎప్పటి వరకైతే గింజ తయారు కాదో విశ్వాసం, అభిమానం, విధేయత, బైఅత్ నమ్మకం, శిష్యరికం ఇస్లాం వాగ్దానం అన్నియు నిజమైన వాగ్దానాలు అనబడవు. ఈ నిజమైన వాక్యమును గుర్తుంచుకొనుము. '' ఈ వాగ్దానాలన్నియు అభిమానం, విశ్వాసం, విధేయత, బైఅత్ అన్ని అసత్య వాగ్దానాలే అవుతాయి. ఇవే నిజాలు. '' అల్లాహ్‌తాలా సన్నిధిలో గింజను కాదని పొట్టుకు ఏ మాత్రం విలువలేదు. మరల బాగా గుర్తుంచుకొనుము. మరణం ఎప్పుడు వస్తుందో ఎవరికి తెలియదు. కాని మరణం వస్తుంది అనే విషయం మాత్రం ఖచ్చితం. కావున నోటి వాగ్దానాలపై చాలించకుము. సంతోషించకుము. అవి ఏ మాత్రం లాభాన్ని చేకూర్చవు. ఎప్పటి వరకైతే మానవుడు తనపై తానుగా అనేక మరణాలను ఆహ్వానించనిది అనేక మార్పులను తనలో కల్పించనిచో, ఒక విప్లవంలో నుండి బయటపడనిచో అతడు మానవ జన్మ యొక్క ముఖ్యోద్దేశమును పొందలేదు. ''

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 167, ఎడిషన్ 1984)

మరల వారు ఇలా తెలిపారు: ''ప్రపంచ పరిస్థితులను చూడండి మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ ఆచరణ ద్వారా తమ మరణం, తమ జీవితం తమ సర్వస్వం అల్లాహ్ కొరకే అని చూపించారు. నేడుకూడ ముసల్మానులు ప్రపంచంలో ఉన్నారు. వారిలో ఎవరినైన నీవు ముసల్మానుడివా? అని అడిగినచో అల్ హందులిల్లాహ్ అని సమాధానం ఇస్తాడు. ఎవరి కలిమాను వారు చదువుచున్నారో వారి జీవిత లక్ష్యం దేవున్ని పొందడం. కాని వీరు మాత్రం ప్రపంచం కోసమే జీవిస్తారు, ప్రపంచం కోసమే మరణిస్తారు. '' సాధారణ ముసల్మానులు '' గుర్ గుర్ అనే స్థితి వచ్చునంత వరకు ఇలాగే ఉంటారు. '' మరణం సంభవించు తున్నప్పుడే వారికి అల్లాహ్ గుర్తుకు వస్తాడు. '' ప్రపంచమే వారి లక్ష్యం, ప్రేమ , ఆకాంక్ష. అలాంటప్పుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరి స్తున్నానని ఎలా చెప్పగలడు. ఇది చాలా ఆలోచించదగిన విషయం. దీనిని సాధారణ అంశంగా భావించవద్దు. ముసల్మానుడిగా జీవించడం సులువుకాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరణ మరియు ఇస్లాం యొక్క ఆదర్శం ఎప్పటి వరకైతే తమలో జనించవో అప్పటి వరకు తృప్తిగా ఉండకూడదు. ఇది కేవలం పొట్టు మాత్రమే. ఒకవేళ అనుసరించకుండానే ముసల్మానుడివని ప్రకటించుకున్నచో '' ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండానే ముసల్మానుడిగా పిలువబడుచున్నచో ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. కేవలం పొట్టుగానే భావించబడుతుంది. ''పేరు మరియు పొట్టును చూసి సంతోషించడం వివేక వంతుల పని కాదు. '' వారు (అ) ఒక ఉదాహరణను ఇచ్చారు. ''ఒక యూదుడిని ఒక ముసల్మానుడు నీవు ముసల్మానుడివి కమ్ము అని అన్నాడు. అందుకు ఆ యూదుడు నీవు కేవలం పేరును చూసి మురిసి పోకుము అని అన్నాడు. '' ముసల్మానుడిని అని అన్నంత మాత్రమున సంతోషించకుము. ఆ యూదుడు ఇలా అన్నాడు. '' నేను నా కుమారుడి పేరు ఖాలిద్ అని పెట్టాను. కాని సాయంత్రం కాక ముదే అతనిని సమాధి చేసి వచ్చాను అని అన్నాడు.'' అతడు ఎల్లప్పటికి ఉండేవాడు కాదు. చాలా సంవత్సరాల జీవితాన్ని కూడ అతడు పొందలేదు.

''కావున వాస్తవాన్ని గ్రహించుము. కేవలం పేర్లను చూసి మురిసిపోకుము. ఒక వ్యక్తి ఒక వైభవోపేతుడైన ప్రవక్త సమాజికుడిగా ప్రచారం చేసుకుంటూ అవిశ్వాసుల వలే జీవితంను గడపడం ఎంత సిగ్గుచేటు. మీరు మీ జీవితంద్వారా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును చూపించండి. ఆ స్థితినే ఏర్పర్చుకోండి. ఒకవేళ ఆ స్థితి మీలో లేనిచో మీరు దుష్టుల అడుగుజాడలో నడుచు వారగుదురు. '' చాలా పెద్ద హెచ్చరిక ఇది. షైతాన్‌కు అనుచరులు అవుతారు. దాని వెనకాల నడుచువారు అవుతారు. '' మొత్తానికి ఈ విషయం నేడు సులువుగా అర్థమవుతుంది. అల్లాహ్ తాలా అభిమానుడిగా మారడమే మానవుని యొక్క జీవిత ఉద్దేశం, లక్ష్యం కావలెయును. ఎందుకనగా అల్లాహ్ తాలా యొక్క అభిమానుడివి కానంత వరకు, దేవుని అభిమానం దొరకనంత వరకు విజయవంతమైన జీవితాన్ని జీవించలేరు. ఎప్పటి వరకైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను స్వచ్ఛమైన విధేయతతో అనుసరించనంత వరకు ఇస్లాం అంటే ఏమిటి? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన ఇస్లాంను అనుసరించనంత వరకు, మీలో ఇస్లాంను పుట్టించుకోనంత వరకు మీరు దేవుని అభిమానులు కాలేరు. ''

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 187–188, ఎడిషన్ 1984)

మరల వారు ఇలా తెలిపారు: ''ఒక సాధారణ ప్రాపంచిక వ్యక్తి జీవితాన్ని జీవించినట్లుగా జీవించుటకు మన జమాఅత్‌ను ఏర్పాటు చేయలేదనే విషయాన్ని గుర్తుంచుకొనుము. కేవలం నోటితో మేము ఈ జమాఅత్‌లో చేరినాము అని చెప్పడానికి , ఆచరణల అవసరం లేదని భావించడానికి కాదు. దురదృష్టం కొద్ది నేటి ముసల్మానుల పరిస్థితి ఈ విధముగానే ఉన్నది. మీరు ముసల్మానులా? అని అడిగినచో షుకర్ అల్ హందులిల్లాహ్ అని సమాధానం ఇస్తారు. కాని నమాజ్‌లు చేయరు, దైవక్షేత్రాలను కూడ గౌరవించరు. కావున నేను మీ నుండి కేవలం నోటితో అంగీకరింపును, ఆచరణ రహితముగా ఉండడాన్ని కోరుకోవడం లేదు. ఇది చాలా అసమర్థ జీవితం. దేవుడు ఇలాంటి జీవితాన్ని ఇష్టపడడు. ప్రపంచ ఈ స్థితియే అల్లాహ్ తాలా నుండి నేను ఒక సంస్కర్తగా రావడానికి కారణముగా నిలిచింది. కావున నేడు ఒకరు నాతో అనుబంధాన్ని పెంచుకొని, తమ స్థితి గతులను సంస్కరించుకోకుండా, ఆచరణల సామర్థ్యాన్ని పెంచుకోకుండా కేవలం నోటితో అంగీకరించడమే సరిపోతుందని భావించినచో అతడు తన నడవడిక ద్వారా నా అవసరం లేదని బలపరుస్తున్నాడని అర్థం. ''

తన నడవడిక ద్వారా మసీహ్ మౌవూద్ అవతరణ యొక్క అవసరం లేదని చెప్పుతున్నాడు. '' మరల మీరు ఒకవేళ మీ నడవడిక ద్వారా నా అవతరణ వ్యర్థమని నిరూపించదలచినచో మీరు నాతో అనుబంధాన్ని పెంచుకోవడంలో ఏ మాత్రం అర్థం ఉండదు. నాతో అనుబంధాన్ని పెంచుకోదలచినచో నా అవతరణ యొక్క లక్ష్యాలను, ఉద్దేశాలను పూర్తి చేయుము. ఆ లక్ష్యాలు, ఉద్దేశాలు ఏమిటనగా, దేవుని ముందు మీ స్వచ్ఛతను, విధేయతను ప్రదర్శించుము. ఖుర్‌ఆన్ షరీఫ్ బోధనలకు అనుగుణముగా ఏ విధముగానైతే రసలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు నడిచి చూపించారో అదే విధముగా మీరు కూడ నడిచి చూపించుము. ఖుర్‌ఆన్ కరీం యొక్క అసలైన ఉద్దేశాన్ని అర్థం చేసుకొనుము, అందుకు అనుగుణముగా నడుచుకొనుము. కేవలం నోటితో అంగీకరిస్తూ నడవడికలో ఎలాంటి మార్పు, ఉత్సాహంను చూపనిచో అది అల్లాహ్ సన్నిధిలో ఆమోదయోగ్యము కాదు. అల్లాహ్ తాలా ఏర్పాటు చేయాలనుకున్న జమాఅత్ ఆచరణల రహితముగా ఎన్నడు సాధ్యం కాదనే విషయాన్ని మీరు గుర్తుంచుకోండి. ఇది ఎంతగొప్ప జమాఅత్ అనగా దీనిని హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం కాలం నుండే తయారు చేయాలని నిశ్చయించుకోవడం జరిగింది. ఈ వాగ్దానంను గూర్చి ప్రతి ఒక్క ప్రవక్త తెలియ పరుస్తూనే వచ్చాడు. కావున ఈ జమాఅత్ విలువను గుర్తించండి. దీనిని విలువను గుర్తించడం అనగా మీరే సత్యవంతులైన వర్గీయులని మీ ఆచరణల ద్వారా నిరూపించండి.''

( మల్ఫూజాత్ సంపుటి 3, పుట 370–371, ఎడిషన్ 1984)

దానిని నిరూపించవలసి ఉంటుంది. ఒకవేళ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైఅత్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ప్రకారం రావలసిన మసీహ్ మరియు మహ్దీ వీరే (అ) అనే నమ్మకంతో చేసినట్లయితే అప్పుడు మనం మనలో ఒక పవిత్రమైన మార్పును సృష్టించుకోవలసి ఉంటుంది. ఒక విప్లవాన్ని రాజేసుకోవలసి ఉంటుంది. ప్రపంచం కొరకు ఒక ఆదర్శవాదిగా నిలవవలసి ఉంటుంది. దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించు ప్రామాణికమును కూడ స్థిరపర్చుకోవలసి ఉంటుంది. రమజాన్‌లో మనం నేర్చుకున్న క్రమశిక్షణను సంవత్సరం మిగిలిన మాసాలలో కూడ పాటించవలసి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలో ఒక కార్యచరణను నేను మీ ముందు పెట్టాను. దానికి అనుగుణముగా నడుచుకోవడానికి కూడ పూర్తి స్థాయిలో ప్రయత్నించవలసి ఉంటుంది. మీ నమాజ్‌లను శ్రద్ధతో చదవాలి. ఖుర్‌ఆన్ కరీంను అనుసరించాలి. ఒకరు మరొకరి హక్కులను నెరవేర్చాలి, దైవత్వ స్థాపనకు అన్ని రకాల త్యాగాలు చేయుటకు ముందుకు రావాలి. అప్పుడే మనం బైఅత్ హక్కును నెరవేర్చిన వారము అవుతాము. అల్లాహ్ తాలా ఇందుకు మనకు అనుగ్రహాన్ని ప్రసాదించుగాకా!.

దుఆలు కూడ చేయండి. ప్రపంచ పరిస్థితులు చక్కబడాలని ప్రపంచం కొరకు కూడ దుఆలు చేయండి. పరస్పరం కొనసాగుతున్న శత్రుత్వం, ఒక దేశం మరొక దేశంపై దాడులు చేస్తుంది. వారికి కొంతైన తెలివితో వ్యవహరించినచో బాగుండేది. ఇలాంటి వాటినుండి తప్పుకోవాలి. లేనిచో ప్రపంచం చాలా వినాశనం వైపు వెళ్ళును. అందరు తమ సృష్టికర్తను గుర్తించాలి. అప్పుడే ఈ విపత్తు నుండి బయట పడుతారు.

అదే విధముగా దైవఖైదీలను గూర్చి, జమాఅత్ యొక్క దైవఖైదీల కొరకు దుఆలు చేయండి. పాకిస్తాన్‌లో అహ్మదీయుల పరిస్థితులు చక్కబడడం కోసం దుఆలు చేయండి. ప్రపంచంలోని ఇతర దేశాల పరిస్థితులు కూడ చక్కబడడం కోసం దుఆలు చేయండి. అఫ్ఘానిస్తాన్‌లో కూడ దైవ ఖైదీలున్నారు. వారి కోసం కూడ దుఆలు చేయండి. అల్ జజాయిర్‌లో కూడ దైవ ఖైదీలున్నారు వారి కోసం కూడ దుఆలు చేయండి. పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి చట్టాల వలన అన్ని చోట్ల మరియు మౌల్వీల భయం వలన లేదా ప్రజల భయం వలన ఆ దేశ న్యాయమూర్తులు సరైన తీర్మాణం చేయలేక పోవుచున్నారు. అల్లాహ్ తాలా పరిస్థితులను చక్కదిద్దుగాకా! పాకిస్తాన్‌లో కూడ అహ్మదీయులు స్వతంత్రముగా ఉందురు గాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz